

మనస్సు సంతోషంగా ఉన్నప్పుడు విస్తరిస్తుంది; అప్పుడు సమయం చాలా తక్కువగా అనిపిస్తుంది. మనస్సు దుఃఖంలో ఉన్నప్పుడు సంకోచిస్తుంది; అప్పుడు సమయం చాలా సుదీర్ఘంగా అనిపిస్తుంది. మనస్సు సమస్థితిలో (సమత్వంలో) ఉన్నప్పుడు, అది కాలాన్ని అధిగమిస్తుంది. ఈ రెండు తీవ్రస్థాయిల నుండి తప్పించుకోవడానికి, చాలామంది మద్యం లేదా నిద్రను ఆశ్రయిస్తారు. కానీ, మనస్సు మొద్దుబారినప్పుడు లేదా స్పృహలో లేనప్పుడు, అది తనను తాను అనుభవించుకోలేదు. సమాధి - అంటే ఆలోచనలు లేని స్థితి లేదా కాలాతీత స్థితి- అదే నిజమైన శాంతి. అదే అత్యుత్తమ ఉపశమనం. మనస్సు కాలాన్ని అనుభవిస్తున్నట్లే, ఈ క్షణానికి కూడా ఒక ప్రత్యేకమైన మనస్సు ఉంటుంది. ఇది అపారమైన, అనంతమైన వ్యవస్థీకరణ శక్తి కలిగిన 'మహా మనస్సు'. ఆలోచన అనేది ఈ క్షణంలో ఒక అల వంటిది మాత్రమే. సమాధి స్థితిలోని క్షణాలు మనస్సుకు నూతన శక్తిని ప్రసాదిస్తాయి. నిద్రలోకి జారుకునే ముందు లేదా నిద్రలేచిన వెంటనే-అంటే చైతన్యం అస్పష్టంగా ఉండే ఆ సంధి సమయాల్లో- కాలాతీత స్థితిని అనుభవించండి.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ

ప్రజా దీవెన

www.prajadeevena.com

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 04 | బుధవారం | 11 నవంబర్ 2026 | పేజీలు : 04 వెల ₹5

అన్ని అంశాలపై ఆధారాలు

సిద్ధం చేయండి

ఏపీతో కృష్ణా జలాలపై సీఎం సమీక్ష



ఏపీతో వివాదమున్న అన్ని అంశాలపై పక్కా ఆధారాలు సిద్ధం చేయండి

సుప్రీంకోర్టు, కృష్ణా ట్రైబ్యునల్‌లో బలమైన వాదనలు వినిపించాలి

అధికారులకు సీఎం రేవంత్ నిర్దేశం

డిండి, అచ్చంపేట పనులు వేగవంతం చేయాలని సూచన

కాళేశ్వరం అదనపు టీఎంసీ పనుల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశం

ప్రజా దీవెన, హైదరాబాద్ : కృష్ణా జలాల పంపిణీలో తెలంగాణకు న్యాయమైన వాటాను సాధించాలని.. ఇందుకోసం సుప్రీంకోర్టు, ట్రైబ్యునల్‌లో బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రాల వారీగా నీటి పంపిణీపై సెక్షన్-3ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఏపీ దాఖలు చేసిన కేసులో సమర్థవంతంగా వాదనలు వినిపించాలని సూచించారు. ఏపీతో వివాదం

మిగతా 2 లో



గ్రూప్1 నియామకాల్లో పారదర్శకతకు నిదర్శనం

గతంలో కమిషన్‌ను పునరావాస కేంద్రంగా మార్చారు

మేం రాగానే ప్రక్షాళన చేయాలని ముందే నిర్ణయించాం

బెల్టు లూజ్ అయినా పర్వాలేదు.. టైట్ కానివ్వకండి

ప్రస్తుతం నేరాల ప్రవృత్తి పూర్తిగా మారిపోయింది

ప్రొబేషనరీ డీఎస్పీలతో ముఖాముఖిలో సీఎం రేవంత్‌రెడ్డి

02

దేశం కోసం మోదీ తనదైన దృక్కోణంతో పోరాటం

మోదీ.. కళ్లలోకి చూసి మాట్లాడరు

ఆయన తీరు.. నా దారి.. వేర్వేరు

దేశం కోసం ఆయన తనదైన దృక్కోణంలో పోరాడుతున్నారు.. నా దృక్కోణం నాది

ప్రధాని కావడానికి నేను తొలుత ఒప్పుకోలేదు


పార్టీ నాయకుల ఒత్తిడితో చివరికి సరేనన్నాను

నా నిర్ణయంపై రాహుల్, ప్రియాంక వ్యతిరేకత

మన్మోహన్ చేతుల్లో దేశం సురక్షితమని నమ్మే ఆయన పేరును ప్రధాని పదవికి ప్రతిపాదించా

పీవీ రాజనీతిజ్ఞుడు.. ఆయనతో శత్రుత్వం లేదు

ఆత్మకథలో సోనియా సంచలన విషయాలు



04

దేశం కోసం ప్రధాని మోదీ తనదైన దృక్కోణంలో పోరాడుతుంటే.. తాను తనదైన దృక్కోణంలో పోరాడుతున్నానని.. అంతే తప్ప ఇందులో వ్యక్తిగతమేమీ లేదని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పేరిట రాసిన తన ఆత్మకథలో పేర్కొన్నారు. భారతదేశం గురించి తాను తన కుటుంబసభ్యుల నుంచి, అనేక జాతులు, సంస్కృతులు, భాషలు, మతాలతో కూడిన దేశంపై వారికున్న విశ్వాసం నుంచి నేర్చుకున్నానని.. ఆ భారతదేశం అందరికీ స్వేచ్ఛ, సమానత్వం అనే సూత్రాలపై ఆధారపడి ఉందని, అది ఆధిపత్యానికి వ్యతిరేకమైన భారతదేశం, సమ్మిళితత్వం, లౌకికవాదం, సామాజిక న్యాయం కోసం నిలబడే భారతదేశమని ఆమె వివరించారు.



ఏడాదిపాటు పంటరుణాల వసూళ్లు నిలిపివేత

ప్రాథమికంగా ఏడాదిపాటు వసూళ్ల నిలిపివేత

తీవ్ర కరువు మండలాల్లో ఐదేళ్ల లోపు

మధ్యస్థ మండలాల్లో మూడేళ్లలోపు వసూలు

రైతులకు అవసరాన్ని బట్టి అదనపు రుణాలు

మహిళా సంఘాలు, ఇతర రుణాల రీషెడ్యూల్

బ్యాంకర్ల కమిటీ సమావేశంలో నిర్ణయాలు

ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం నిర్ణయం తీసుకుంటామన్న బ్యాంకర్లు

లక్ష్యంలో 50 శాతం పంట రుణాలేనంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల అసంతృప్తి

2

ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో రైతుల పంట రుణాల వసూళ్లపై ఏడాదిపాటు మారటోరియం విధించాలని బ్యాంకులు నిర్ణయించాయి. దీని ప్రకారం ప్రాథమికంగా రుణాల వసూళ్లను ఏడాదిపాటు నిలిపివేయనున్నారు.

ఎల్లప్పుడూ పార్టీ అండదండలు



భూరికార్డులు మార్పిడి చేసి మానసికంగా వేధించారు

జేసీబీ యంత్రాన్ని సీజ్ చేసి భారీ జరిమానా వేశారు

కొన్నెలో మృతుడు వేముల లక్ష్మణ్‌గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన హరీశ్, పల్లా.. కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ రూ.10 లక్షల ఆర్థికసాయం

పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని హరీశ్, పల్లా భరోసా

3



ఇరాన్‌పై అవసరమైతే మళ్లీ దాడులు

ఆ దేశ మిలిటరీని పూర్తిగా దెబ్బతీశాం.. అవసరమైతే మళ్లీ దాడులకు వెనుకాడబోం

ట్రంప్ ప్రకటనతో 90 డాలర్లకు దిగివచ్చిన ముడి చమురు

4

వివాహేతర బంధానికి మూల్యం రూ.70వేల కోట్లు

ఒక్క రోజులోనే కోల్పోయిన ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్

ఎన్విడియాను దాటేసి ప్రపంచలోనే రెండో అత్యంత విలువైన సంస్థగా మైక్రోసాఫ్ట్

అజిత్ దోవల్‌పై అసత్య ఆరోపణలు



రా మాజీ అధిపతి సమంత్ గోయల్‌కు కూడా..

ఉగ్రవాది పన్నూ 'హత్యకు కుట్ర' కేసులో జారీ

వాషింగ్టన్‌లోని భారత ఎంబసీకి సమన్లు

తీవ్రంగా ఖండించిన విదేశాంగ శాఖ

భారతీయ ఉన్నతాధికారుల మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వ్యాఖ్య

విద్యాసంస్థల్లో సినిమా కార్యక్రమాలు నిషేధం!

భారీ కార్యక్రమాలు చేపడితే పోలీసు,అగ్నిమాపక శాఖల అనుమతి తప్పనిసరి

ఇష్టారీతిగా వ్యవహరిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలకు సిద్ధమవుతున్న సర్కారు

ప్రజా దీవెన, హైదరాబాద్ : విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాల్సిన విద్యాసంస్థలు కట్టుతప్పుతున్నాయి. భవిష్యత్ బాగుండాలని రూ.లక్షలు పోసి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివిస్తున్నారు. కానీ కొన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను తమ రాజకీయ, కుటుంబ అవసరాల కోసం వినియోగించుకుంటున్నాయి. ఈ క్రమంలో అనేక అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోవడమే కాకుండా కొన్నిసార్లు విద్యార్థులు ప్రాణాలు సైతం కోల్పోతున్నారు. కొన్ని విద్యాసంస్థల్లో చోటుచేసుకున్న పరిణామాలు ప్రభుత్వంతో పాటు తల్లిదండ్రులు, విద్యావంతుల్లో ఆందోళన కలిగించాయి. విద్యాసంస్థల యాజమాన్యాలు ఇష్టారీతిగా సెలవులు ప్రకటించడం, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండానే భారీ కార్యక్రమాలు చేపట్టడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో విద్యాసంస్థల్లో సినిమా, ఇతర ప్రైవేటు కార్యక్రమాల ప్రచారంపై నిషేధం విధించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. విద్యాసంస్థలు చట్టపరంగా వారి క్యాంప్‌సలలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టవచ్చు? ఎటువంటివి నిర్వహించకూడదనే అంశంపై సమగ్రంగా అధ్యయనం చేయాలని ఇటీవలే ప్రభుత్వం విద్యాశాఖాధికారులను ఆదేశించింది. ఈ దిశగా మార్గదర్శకాలు సిద్ధమవుతున్నట్టు తెలిసింది. పాఠశాలలు, కళాశాలల ప్రాంగణాలను విద్య, క్రీడా కార్యక్రమాలకు మినహా సినిమా, ఇతర వాణిజ్య కార్యక్రమాలకు వినియోగించకూడదని మార్గదర్శకాల్లో పేర్కొననున్నారు. విద్య, క్రీడా కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహిలనుకుంటే.. ఎంత మంది హాజరవుతారు? స్టేజీ నిర్మాణం, రాకపోకలు సాగించేందుకు ఏర్పాట్లు, తదితర వివరాలను ముందుగానే స్థానిక విద్యాశాఖ అధికారులు పోలీసులు, అగ్నిమాపక శాఖలకు అందజేయాలి. క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు వందలాది మందితో నిర్వహించే వాటి విషయంలో మాత్రం విద్యాసంస్థలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలి. లేనిపక్షంలో భారీ జరిమానాలతో పాటు ఇతర చర్యలు తీసుకోవాలని మార్గదర్శకాల్లో స్పష్టం చేయనున్నారు.

ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు..!

కళలు, సంస్కృతి, క్రీడలు, స్టార్టప్ ఈవెంట్లు, ఇతర సృజనాత్మకతకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించాలంటూ విద్యాసంస్థలను విద్యాశాఖ ఆదేశించింది. గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రదానం, యంగ్ ఇండియా ఫిల్మ్ మేకర్ చాలెంజ్ వంటి కార్యక్రమాలు విద్యాశాఖ నిర్వహించింది. అదే సమయంలో కొన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు అందుకు భిన్నంగా తాము సూచించిన సినిమాలు చూడాలని, ఆ సినిమా చూసేందుకు సెలవులు సైతం ప్రకటించాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఇటీవల ఒక విద్యాసంస్థలో వేదిక కూలి ఓ విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడంతో పాటు పలువురు విద్యార్థులు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థలకు మార్గదర్శకాలు విడుదల చేయనుంది.

అన్ని అంశాలపై ఆధారాలు సిద్ధం చేయండి

మొదటి పేజీ తరువాయి



ఉన్న అన్ని అంశాలపై అవసరమైన పక్కా ఆధారాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ నెల 18 నుంచి ట్రైబ్యునల్‌లో కృష్ణా జలాల పంపిణీపై విచారణ జరుగుతున్నందున తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతినకుండా చూడాలని స్పష్టం చేశారు. ఏ చిన్న తప్పిదం చోటుచేసుకోకుండా ముందుకెళ్లాలని సూచించారు. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో మంగళవారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి.. కాళేశ్వరం అదనపు టీఎంసీతో పాటు డిండి ఎత్తిపోతల పథకం, కృష్ణా జలాల కేసులపై న్యాయ నిపుణులు, అధికారులతో సీఎం చర్చించారు.

దీనికి సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్, తెలంగాణ అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, నీటిపారుదల సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్, ఈఎన్‌సీ (జనరల్) రమ్మషబాబు, ఈఎన్‌సీ (ఓఅండ్‌ఎం) మధుసూదన్‌రావు, జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివ్లసతో పాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇక కాళేశ్వరంలో ప్రస్తుతం ఉన్న రెండు టీఎంసీల నీటినే తరలించలేని పరిస్థితి ఉన్నందున.. అదనపు టీఎంసీ పనుల విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. కేంద్ర జల వనరుల సంఘం నుంచి అవసరమైన అన్ని అనుమతులు పొందడంతో పాటు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేయాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియను వేగిరం చేయాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నార్లాపూర్ రిజర్వాయర్ నుంచి సమాంతరంగా కెనాల్ తవ్వి... ఆ కెనాల్ ద్వారా డిండి, అచ్చంపేట ఎత్తిపోతల పథకాలకు 0.6 టీఎంసీల నీటిని అందించే చర్యలను వేగవంతం చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. ఇందుకు కొత్తగా అందుబాటులోకి వచ్చిన టెక్నాలజీపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు.

మీ వల్లే మియాపూర్ భూములు దక్కాయి

మియాపూర్‌లో 500 ఎకరాల భూముల విషయంలో బలమైన వాదనలు వినిపించి.. అవి తెలంగాణ ప్రభుత్వానికి దక్కేలా చేయడంలో కీలక పాత్ర పోషించారని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్‌ను సీఎం ఈ సందర్భంగా అభినందించారు. అదే స్ఫూర్తితో కృష్ణా జలాల్లో సుప్రీంకోర్టు, ట్రైబ్యునల్‌లో వాదనలు వినిపించి.. తెలంగాణకు న్యాయమైన వాటా దక్కేలా చూడాలని కోరారు.

గ్రూప్1 నియామకాల్లో పారదర్శకతకు నిదర్శనం

టీజీపీఎస్సీ నియామకాల్లో మా పారదర్శకతకు ఇదే నిదర్శనం..

గతంలో కమిషన్‌ను పునరావాస కేంద్రంగా మార్చారు

మేం రాగానే ప్రక్షాళన చేయాలని ముందే నిర్ణయించాం

బెల్టు లూజ్ అయినా పర్వాలేదు.. టైట్ కానివ్వకండి

వచ్చే ముప్పై ఏళ్లు తెలంగాణ భవిష్యత్తు మీ చేతుల్లోనే

ప్రస్తుతం నేరాల ప్రవృత్తి పూర్తిగా మారిపోయింది

ముఖ పరిచయం లేకుండానే సర్వం దోచుకునే పరిస్థితి

లాంటి వాటిని అరికట్టే సత్తా ఉండాలి

ప్రొబేషనరీ డీఎస్పీలతో ముఖాముఖిలో సీఎం రేవంత్‌రెడ్డి



ప్రజా దీవెన, హైదరాబాద్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ద్వారా తమ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నియామకాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 563 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తే 562 మంది జాయిన్ అయ్యారని, వారిలో 112 మందిని డీఎస్పీలుగా నియమించడం చాలా పెద్ద విషయమని చెప్పారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వారి పిల్లలు కూడా ఈ నియామకాల్లో ఉండడం తమ పారదర్శకతకు నిదర్శనమన్నారు. కొందరు పని గట్టుకుని అవినీతి జరిగిందని, కోట్ల రూపాయలు చేతులు మారాయని ఆరోపించారని ఆక్షేపించారు. రాజకీయ ఆరోపణలు తమకు కొత్త కాకపోయినా.. పరీక్ష రాసిన అభ్యర్థులకు అవి చాలా ఆందోళన కలిగించాయని చెప్పారు. వారి తరఫున ప్రభుత్వం సుప్రీంకోర్టు వరకు వెళ్లి విజయం సాధించిందని గుర్తు చేశారు. మంగళవారం ఎంసీహెచ్‌ఆర్డీలో ప్రొబేషనరీ డీఎస్పీలతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో సీఎం మాట్లాడారు. టీజీపీఎస్సీని గతంలో రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారని ఆరోపించారు. కమిషన్‌లో గతంలో సభ్యులుగా పనిచేసిన వారిలో ఆర్ఎంపీ డాక్టర్ల లాంటి వాళ్లు ఉన్నారని, ఉన్నత స్థాయిలో నియామకాలు చేపట్టే టీజీపీఎస్సీ బోర్డులో అంతకంటే కింది స్థాయి వాళ్లను, అవగాహన లేని వాళ్లను సభ్యులుగా నియమించడం ప్రభుత్వం తప్పు అని అన్నారు. తాను ముఖ్యమంత్రిగా కాగానే టీజీపీఎస్సీని ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. ఆ మేరకే యూపీఎస్సీ తీసుకుంటున్న విధానాలను అధ్యయనం చేసి టీజీపీఎస్సీని ఆ తరహాలో రూపొందించామని చెప్పారు.

నేరాల ప్రవృత్తి మారిపోయింది..

కొత్తగా సర్వీసులోకి వస్తున్న డీఎస్పీలకు బెల్టు లూజ్ అయినా పర్వాలేదు కానీ.. టైట్ కాకుండా సిక్స్‌ప్యాక్ దేహధారుడ్యం కలిగి ఉండాలని సీఎం రేవంత్ సూచించారు. "ప్రస్తుతం నేరాల ప్రవృత్తి మారిపోయింది. మన మొబైల్‌లోకి చొరబడి సైబర్ నేరగాళ్లు మనకు తెలియకుండానే సర్వం దోచుకునేంత సాంకేతికత వృద్ధి చెందింది. వ్యక్తుల మధ్య ముఖ పరిచయం లేకుండా దోచుకునే పరిస్థితి ఉంది. ఇలాంటి నేరాలను ఎదుర్కొనే సత్తా ఉండాలి. వచ్చే ముప్పై ఏళ్లు తెలంగాణ భవిష్యత్తును ఏ దిశగా నడిపించాలో మీ చేతుల్లోనే ఉంది. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలుండే పెద్ద హోదా మీది. మీ ఫీడ్‌బ్యాక్, నిర్ణయాలే ప్రభుత్వ పనితీరుకు గీటురాయిగా మారుతాయి' అని సీఎం అన్నారు. శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రొబేషనరీ డీఎస్పీలకు ముఖ్యమంత్రి చేతులమీదుగా అవార్డులు అందజేశారు. అనంతరం క్రైమ్ సీన్స్ ఫోరెన్సిక్ హ్యాండ్‌బుక్‌ను సీఎం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు శివధర్ రెడ్డి, ఎంసీహెచ్ఆర్‌డీ వైస్ చైర్‌పర్సన్ శాంతకుమారి, డీజీపీ సీవీ ఆనంద్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తొమ్మిది పెళ్లిళ్లు.. ఏడో భర్తపై వేధింపుల కేసు..

వరకట్నం కోసం చిత్రహింసలు పెడుతున్నారని ఆరోపణ

ఆధారాలు లేవంటూ పక్కన పెట్టేసిన కర్ణాటక హైకోర్టు

బళ్లారి, నవంబరు 10 : తొమ్మిది సార్లు వివాహం చేసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ మహిళ.. తన ఏడో భర్తపై వేధింపుల కేసు పెట్టింది. తన భర్త వరకట్నం కోసం వేధిస్తూ క్రూరత్వం చూపిస్తున్నాడని ఫిర్యాదు చేసింది. అయితే ఆమె చేసిన ఆరోపణలపై ఎలాంటి ప్రాథమిక ఆధారాలు లేవంటూ కర్ణాటక హైకోర్టు ఆ కేసుని కొట్టివేసింది. ఈ కేసులో ఏడో భర్తగా పేర్కొన్న హోస్పేట్‌కు చెందిన రాజకీయ నాయకుడు దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ నాగప్రసన్న బెంచ్ విచారించింది. వరకట్న వేధింపులు, క్రూరత్వం చూపినట్లు నమోదైన కేసులో ప్రాథమిక ఆధారాలు లేవని తెలిపింది. అందుకే ఉడుపి కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసు విచారణను రద్దు చేస్తున్నామని పేర్కొంది. హోస్పేట్‌కు చెందిన రాజకీయ నాయకుడైన తన భర్త వేధిస్తున్నాడని మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. దీనిపై ఉడుపి కోర్టులో చార్జిషీట్ దాఖలైంది. దీనిపై బాధితుడు హైకోర్టును ఆశ్రయించారు. తనపై ఫిర్యాదు చేసిన మహిళ (భార్య) ఇప్పటి వరకు తొమ్మిదిసార్లు వివాహం చేసుకున్నారని, ప్రతి పెళ్లి తర్వాత వివాదాలు సృష్టించడం, కేసులు నమోదు చేయించడం, అనంతరం రాజీకి రావడం ఆమెకు అలవాటుగా మారిపోయిందని కోర్టుకు వివరించారు. దీనికి సంబంధించిన సాక్ష్యాలను కోర్టు ముందు ఉంచారు. అయితే ఈ ఆరోపణలను మహిళ ఖండించారు. తాను నాలుగు సార్లు మాత్రమే పెళ్లి చేసుకున్నానని, ప్రతి వివాహం అనంతరం విడాకులు, తలాక్ లేదా ఖులా ద్వారా చట్టబద్ధంగా విడిపోయామని తెలిపారు. ఆ తర్వాతే మరో వివాహం చేసుకున్నానని కోర్టుకు తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం జస్టిస్ నాగప్రసన్న.. మహిళ ఆరోపణలకు ఆధారాలు లేవంటూ రాజకీయ నాయకుడిపై నమోదైన కేసును కొట్టివేశారు.

ఈ నెలలోనే నామినేటెడ్ పోస్టుల భర్తీ

'సర్'కు వ్యతిరేకంగా ఢిల్లీ తరహాలో హైదరాబాద్‌లో భారీ సభ

ప్రజా దీవెన, న్యూఢిల్లీ : రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియను ఈ నెలలోనే పూర్తి చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. సర్, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌లకు వ్యతిరేకంగా ఢిల్లీ రాంలీలా మైదాన్‌లో ఇటీవల చేపట్టిన ర్యాలీ తరహాలో.. సర్‌కు వ్యతిరేకంగా హైదరాబాద్‌లోనూ భారీ సభ నిర్వహిస్తామని పేర్కొన్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఢిల్లీలోని ఆయన నివాసంలో మహేశ్ గౌడ్ మంగళవారం కలిశారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ఈ నెల 12-14 తేదీల్లో నిర్వహించనున్న 'భారత్ సమ్మిట్--2026'కు రాహుల్‌ను ఆహ్వానించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై నివేదికను సమర్పించారు. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ జ్ఞాపకార్థం నిర్మించిన మెమోరియల్ పార్కుకు సంబంధించిన పుస్తకాన్ని రాహుల్‌కు అందజేశారు. రాహుల్ గాంధీతో దాదాపు అరగంట సేపు భేటీ అయిన మహేశ్ గౌడ్ వివిధ అంశాలపై చర్చించారు. ఈ భేటీ అనంతరం విలేకరులతో మాట్లాడిన టీపీసీసీ చీఫ్ ఆ వివరాలను వెల్లడించారు. భారత్ సమ్మిట్ కోసం రాష్ట్రానికి రానున్న రాహుల్ గాంధీ గిగ్ వర్కర్లతోనూ సమావేశమవుతారని తెలిపారు. పార్టీ, ప్రభుత్వంలో ఓబీసీల ప్రాతినిధ్యంపైనా చర్చించినట్లు చెప్పారు. ఈ నెలలోనే నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామని పునరుద్ఘాటించారు. అయితే, పార్టీ నేతల మధ్య ఉన్న విభేదాలు, పంచాయితీలపై ఎలాంటి చర్చ జరగలేదని దాటవేశారు. ఆ వ్యవహారాలను పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పర్యవేక్షిస్తారని స్పష్టం చేశారు. ఇక, సర్‌కు వ్యతిరేకంగా హైదరాబాద్‌లోనూ భారీ సభను ఏర్పాటు చేస్తామని, ఆ ర్యాలీకి రాహుల్ గాంధీని ఆహ్వానించామని చెప్పారు. త్వరలోనే ఈ సభ తేదీలు ఖరారు చేస్తామన్నారు. ఇక, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) అధ్యక్షురాలు సోనియా గాంధీ ఆత్మకథ పుస్తకంపై తెలంగాణలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సోనియా ఆత్మకథ పుస్తకం కోసం మాట్లాడుతూ రాహుల్ భావోద్వేగానికి గురయ్యారని మహేశ్ గౌడ్ చెప్పారు.

'సీతారామ'పై సూర్య వెలుగులు

ప్రాజెక్టుపై విద్యుత్ బిల్లుల మోత..

5నెలలో రూ.105కోట్ల భారం

భారం తగ్గించేలా సోలార్ ప్లాంట్ల ప్రణాళిక

రెడ్కోకు లేఖ రాసిన నీటి పారుదల శాఖ

100మెగావాట్లతో 15 కోట్ల యూనిట్ల విద్యుత్ ఉత్పతికి అవకాశం!



ప్రజా దీవెన, హైదరాబాద్: సీతారామ ఎత్తిపోతల పథకానికి విద్యుత్ ఖర్చు గుదిబండలా మారుతోంది. గోదావరి జలాలను ఎత్తిపోస్తూ ఉమ్మడి ఖమ్మం, మహబూబాద్ జిల్లాల ఆయకట్టుకు నీళ్లందిస్తున్న ఈ ప్రాజెక్టుకు కరెంటు బిల్లుల రూపంలో భారీ వ్యయం తప్పడం లేదు. ఎల్‌నినోతో కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికీ, గత జూన్ నుంచి డిసెంబర్ వరకు ఐదు నెలల వ్యవధిలో ఒకే మోటారుతో 1,604 గంటల పాటు దాదాపు 9.008టీఎంసీల నీటిని ఎత్తిపోశారు. దీనికోసం ఏకంగా 150 నుంచి 160 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం కాగా, రూ.105కోట్ల విద్యుత్ బిల్లు రావడం ప్రాజెక్టు నిర్వహణ భారానికి అద్దం పడుతోంది. ఈ ఆర్థిక భారాన్ని నివారించేందుకు నీటిపారుదల శాఖ ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించింది. ఇందులోభాగంగా, సీతారామ ప్రధాన, ఉప కాలువలపై సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసి వ్యయాన్ని తగ్గించాలని ప్రణాళిక రచించింది. కాలువలపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటు ఎంత మేర సాధ్యమవుతాయి.. ఎన్ని మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చనే అంశాలపై అధ్యయనం చేయాలని కోరుతూ తెలంగాణ పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (టీజీ రెడ్కో)కు ప్రతిపాదనలు పంపింది.

కాలువల పైనే ప్లాంట్లు..

సీతారామ కాలువలు అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి నుంచి మొదలుకుని సుమారు 372 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయి. ప్రధాన కాలువ సుమారు 35 నుంచి 45 మీటర్ల వెడల్పు ఉండగా.. ఉప కాలువలు 15 నుంచి 25 మీటర్ల వెడల్పుతో ఉన్నాయి. ఆయా కాల్వలపైనే సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేయడం ద్వారా వ్యవసాయ భూములను సేకరించాల్సిన అవసరం తగ్గుతుందని, పైగా నీటిపై నేరుగా ఎండ పడకుండా ఉండటం ద్వారా నీటి ఆవిరి నష్టాన్ని కొంతమేర అరికట్టే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. సాధారణంగా ఒక మెగావాట్ సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్ ద్వారా ఏడాదికి సగటున 15 నుంచి 15.5 లక్షల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ లెక్కన 100 మెగావాట్ల ప్లాంట్లను ఏర్పాటు చేస్తే సుమారు 15 కోట్ల యూనిట్లు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని అధికారుల అంచనా. ఈ సోలార్ విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానించి వినియోగించుకోవడం వల్ల ప్రాజెక్టు నిర్వహణ వ్యయం గణనీయంగా తగ్గనుంది.

నిజానిజాలు నిగ్గుతేల్చాలి

నిజానిజాలను నిగ్గు తేల్చాలి... కుట్రదారులను బయట పెట్టాలి

డీజీపీకి వ్యవసాయ వర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య లేఖ

ప్రజా దీవెన, హైదరాబాద్ : తనపై వస్తున్న ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ (వీసీ) ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయనకు లేఖ రాశారు. ఈ విషయాన్ని వర్సిటీ ప్రజా సంబంధాల అధికారి మీడియాకు వెల్లడించారు. సాధారణ పరిపాలన బదిలీలపై కక్షగట్టి తనపై నిరాధారణ ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. బదిలీల ముసుగులో అసత్య ప్రచారానికి తెరలేపారన్నారు. 11 నెలల పాటు మౌనంగా ఉండి, ఇప్పుడు బురద జల్లే యత్నం వెనుక అసలు కుట్రదారులు ఎవరో సమగ్ర విచారణ ద్వారా తేల్చాలని కోరారు. సదరు అధ్యాపకురాలికి, తనకు మధ్య జరిగిన వాట్సాప్ చాట్లు, కాల్ హిస్టరీలు తదితర డిజిటల్ ఆధారాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీని 2047 నాటికి అత్యత్తమంగా తీర్చిదిద్దడం, రైతాంగానికి ఉత్తమ సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని పేర్కొన్నారు. కాగా, వీసీ అల్దాస్ జానయ్యను వెంటనే బర్తరఫ్ చేయాలని మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, సత్యవతి రాథోడ్ డిమాండ్ చేశారు. వీసీ లైంగిక వేధింపులపై బాధిత ప్రొఫెసర్ ఉమెన్స్ సేఫ్టీ డీజీకి, రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేసినా స్పందన రాలేదని.. వర్సిటీ చాన్స్‌లర్ అయిన గవర్నర్‌కు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడం బాధాకరమన్నారు. తనకు న్యాయం చేయాలన్న డిమాండ్‌తో రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ వర్సిటీ ఆవరణలో.. టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు, విద్యార్థులతో కలసి నిరసన తెలుపుతున్న బాధిత అసిస్టెంట్ ప్రొఫెసర్ తేజశ్రీని మంగళవారం కలసి సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. తేజశ్రీ ఫిర్యాదు ఆధారంగా వీసీ జానయ్యపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, కమిటీతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని బాధిత ప్రొఫెసర్‌కు న్యాయం చేయాలన్నారు.

ఆరోపణల వెనుక కుట్ర: జాజుల శ్రీనివాస్ గౌడ్

వ్యవసాయ వర్సిటీకి తొలిసారి బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య వీసీగా బాధ్యతలు చేపట్టడాన్ని ఓర్వలేక కొందరు తెరవెనుక కుట్రలు పన్నుతున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం బీసీ సంఘాల నాయకులతో కలసి హైదరాబాద్‌లోని బీసీ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఒక ప్రధాన రాజకీయ పార్టీ అండతోనే ఈ కుట్ర జరుగుతోందని ఆరోపించారు.

జానయ్యపై పోలీసులకు ఫిర్యాదు

తనను లైంగిక వేధింపులకు గురిచేస్తున్నారని వీసీ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యపై అసిస్టెంట్ ప్రొఫెసర్ తేజశ్రీ మంగళవారం రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అందుకు సంబంధించిన అక్నాలెడ్జ్‌మెంట్ (ముట్టినట్టు రసీదు) ఇవ్వాలని ఆమె పోలీసులను కోరగా.. బుధవారం ఉదయం ఇస్తామని చెప్పారు. దానికి ఒప్పుకోని తేజశ్రీ పోలీస్‌స్టేషన్ వద్ద నిరసనకు దిగారు. ఆమెకు మద్దతుగా వ్యవసాయ వర్సిటీ విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని సంఘీభావం తెలిపారు.

లోన్ యాప్ వేధింపులకు కానిస్టేబుల్ బలి

రూ.40 వేలు చెల్లించాలని బెదిరింపులు.. ఫొటోలు మార్ఫింగ్ చేసి బంధువులకు..

అవమానం తట్టుకోలేక ఉరేసుకున్న శ్రీను.. అయినా వదలని యాప్ ఏజెంట్లు

డబ్బు కట్టాలంటూ అసభ్య పదజాలంతో అతని భార్యకు వేధింపులు

ప్రజా దీవెన, హైదరాబాద్ : ఆన్‌లైన్ లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులు ఓ కానిస్టేబుల్ ప్రాణం తీశాయి. తీసుకున్న రుణం చెల్లించలేదంటూ రికవరీ ఏజెంట్లు అతడిని అసభ్యకరంగా వేధించడంతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులకు మార్ఫింగ్ చేసిన ఫొటోలు పంపి బ్లాక్‌మెయిల్ చేశారు. ఈ వేధింపులు భరించలేక మనస్తాపానికి గురైన కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నాడు. భర్త మరణంతో దుఃఖంలో ఉన్న అతడి భార్యను కూడా రికవరీ ఏజెంట్లు వదలకుండా డబ్బుల కోసం వేధించారు. ఈ ఘటన హైదరాబాద్ పహాడీపరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. తుక్కుగూడలోని హర్షగూడకు చెందిన ముడావత్ శ్రీను (31) కొండాపూర్ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. క్రికెట్ బెట్టింగ్‌లకు అలవాటుపడిన అతడు నాలుగు నెలలు క్రితం ఓ లోన్ యాప్ ద్వారా రూ.40 వేలు రుణం తీసుకున్నాడు. సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో రికవరీ ఏజెంట్ల నుంచి వేధింపులు మొదలయ్యాయి. శ్రీను ఫొటోలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేసి కుటుంబ సభ్యులు, స్నేహితులకు పంపడంతో పాటు సోషల్ మీడియాలో పెట్టి బ్లాక్ మెయిలింగ్‌కు దిగారు.

పండక్కి భార్య పుట్టింటికి వెళ్లడంతో..

శ్రీను మహేశ్వరం సమీపంలోని మనసాన్ పల్లిలో భార్యతో కలసి అద్దె ఇంట్లో ఉంటున్నాడు. దీపావళి సందర్భంగా భార్య పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో లోన్ యాప్ ఏజెంట్ల వేధింపులు తీవ్రమయ్యాయి. తన మార్ఫింగ్ ఫొటోలను అందరికీ పంపుతుండటంతో పరువు పోతుందని మనస్తాపానికి గురైన శ్రీను సోమవారం తన స్వంత గ్రామమైన హర్షగూడకు వెళ్లాడు. అక్కడ ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బయట ఉన్న అతడి తల్లి ఎంతసేపటికి తలుపులు తీయకపోవడంతో అనుమానం వచ్చి తలుపులు బద్దలు కొట్టి చూడగా శ్రీను విగత జీవిగా కనిపించాడు. కుటుంబ సభ్యుల సమాచారంతో ఇన్స్పెక్టర్ బీఎల్ఎన్ రెడ్డి, ఎస్ఐ వినోద్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. లోని యాప్ వేధింపుల కారణంగానే తన కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని శ్రీను తల్లి గౌరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

భార్యనూ వదలని ఏజెంట్లు

శ్రీను మరణవార్త తెలిసి భార్య కన్నీరుమున్నీరుగా విలపిస్తుండగానే లోన్ యాప్ ఏజెంట్లు ఆమెకు ఫోన్ చేశారు. భర్త తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించాలని ఒత్తిడిచేయడంతో పాటు అసభ్య పదజాలంతో దూషించినట్లు తెలిసింది. తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పినా ఏజెంట్లు కనికరించకుండా వేధించారని శ్రీను భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది.

12 నుంచి చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

ప్రజా దీవెన, హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా కొత్త చేయూత పింఛన్ల లబ్ధిదారులకు ఈనెల 12 నుంచి 18 వరకు మంజూరు పత్రాలను పంపిణీ చేయనున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ప్రజాప్రతినిధుల ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లో సైతం మంజూరు పత్రాలను అందజేయనున్నారు. ఈ ప్రక్రియ ముగిసిన అనంతరం 19వ తేదీన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో పింఛన్ మొత్తాన్ని జమచేసే విధంగా సంబంధిత విభాగాలు ఏర్పాట్లు చేస్తున్నాయి. ఇదిలా ఉండగా... కొత్తగా మంజూరు చేసిన చేయూత పింఛన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

పంట రుణాలపై మారటోరియం

ప్రాథమికంగా ఏడాదిపాటు వసూళ్ల నిలిపివేత

తీవ్ర కరువు మండలాల్లో ఐదేళ్ల లోపు

మధ్యస్థ మండలాల్లో మూడేళ్లలోపు వసూలు

రైతులకు అవసరాన్ని బట్టి అదనపు రుణాలు

మహిళా సంఘాలు, ఇతర రుణాల రీషెడ్యూల్

బ్యాంకర్ల కమిటీ సమావేశంలో నిర్ణయాలు

ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం నిర్ణయం

తీసుకుంటామన్న బ్యాంకర్లు

లక్ష్యంలో 50 శాతం పంట రుణాలేనంటూ

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల అసంతృప్తి



ప్రజా దీవెన, హైదరాబాద్ : ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో రైతుల పంట రుణాల వసూళ్లపై ఏడాదిపాటు మారటోరియం విధించాలని బ్యాంకులు నిర్ణయించాయి. దీని ప్రకారం ప్రాథమికంగా రుణాల వసూళ్లను ఏడాదిపాటు నిలిపివేయనున్నారు. తీవ్ర కరువు మండలాల్లో ఐదేళ్లలోపు, మధ్యస్థ కరువు మండలాల్లో మూడేళ్లలోపు తిరిగి పంట రుణాలను వసూలు చేసుకుంటాయి. అయితే.. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారమే రీషెడ్యూలు, రీస్ట్రక్చరింగ్ ప్రక్రియలు ఉంటాయని పేర్కొన్నాయి. ఈ మేరకు కరువు మండలాల్లో ప్రభావితమైన రుణ గ్రహీతలను గుర్తించనున్నారు. వీటితోపాటు మహిళా స్వయం సహాయక సంఘాల రుణాలు, ఇతర రుణాలను రీ షెడ్యూల్ చేయాలని నిర్ణయించారు. మంగళవారం ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎస్ఎల్‌బీసీ సభ్య బ్యాంకుల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో పంట రుణాలను రీషెడ్యూల్, రీస్ట్రక్చరింగ్ చేయాలని మంత్రులు బ్యాంకర్లను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 31 జిల్లాల్లోని 365 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇందులో 111 మండలాలను తీవ్ర కరువు మండలాలుగా, 254 మండలాలను మధ్యస్థ కరువు మండలాలుగా ప్రకటించినట్లు తెలిపారు. దీంతో తీవ్ర కరువు, మధ్యస్థ కరువు మండలాల్లో ఏడాదిపాటు మారటోరియం విధించడానికి బ్యాంకులుఅంగీకరించాయి. మారటోరియం వ్యవధిని కలుపుకొని తీవ్ర కరువు మండలాల్లో 60 నెలలు (ఐదేళ్లు), మధ్యస్థ మండలాల్లో 36 నెలల (మూడేళ్లు) లోపు రుణాల వసూళ్లను చేపట్టాలని బ్యాంకర్లు ప్రాథమికంగా అంగీకారానికి వచ్చినట్లు తెలిసింది. రుణ గ్రహీతలు (రైతులు) ఈ రెండు ఆప్షన్లలో దేనినైనా ఎంచుకునే వీలు కల్పించనున్నారు. ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించిన అక్టోబరు 24వ తేదీ నుంచి 135 రోజుల్లోగా రైతులు ఈ ఆప్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇక రైతుల అవసరాన్ని బట్టి అదనపు పంట రుణాలను కూడా ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. రుణాల రీస్ట్రక్చరింగ్, అదనపు రుణాల అందజేత కోసం ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అన్ని అంశాలను పరిశీలించి ఎస్ఎల్‌బీసీకి సిఫారసులు చేయనుంది. కరువు పరిస్థితుల నేపథ్యంలో రైతుల వడ్డీ భారాన్ని తగ్గించే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని బ్యాంకర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్రం అంగీకరిస్తే.. వడ్డీ భారాన్ని తగ్గించడం, సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు ఇచ్చే ప్రోత్సాహకాలను వర్తింపజేయడం వంటి చర్యలు చేపట్టవచ్చని తెలిపాయి. పంట బీమా సొమ్ము అందితే... దానిని రైతుల రుణ అకౌంట్లలో సర్దుబాటు చేస్తామని చెప్పాయి.

వ్యవసాయ రుణాలు 53.55 శాతమే..

ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులు వ్యవసాయ రంగానికి అందిస్తామన్న రుణాల్లో 53.55 శాతం రుణాలను మాత్రమే అందించాయి. ఖరీఫ్, రబీ పంటలకు కలిపి వ్యవసాయ రుణాలు, మౌలిక సదుపాయాల రుణాలు, ఇతర అనుబంధ రంగాల రుణాలన్నింటి కింద మొత్తం రూ.1,81,035 కోట్ల మేర రుణాలు అందిస్తామని బ్యాంకులు వార్షిక రుణ ప్రణాళికను ప్రకించాయి. కానీ, ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమైన ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబరు 30 వరకు మొత్తం ఆరు నెలల కాలంలో రూ.96,943 కోట్ల మేర రుణాలను మాత్రమే అందించాయి. అంటే.. ఇది లక్షిత రుణాల్లో 53.55 శాతం. ఈసారి వ్యవసాయంతో కలిపి పరిశ్రమలు ఇతర రంగాలన్నింటికీ మొత్తం రూ.2,31,393 కోట్ల మేర రుణాలు అందిస్తామని చెప్పాయి. ఇందులో 53.31 శాతం మేర రుణాలను పంపిణీ చేశాయి. 50 శాతం రుణాలు మాత్రమే అందించడంపై డిప్యూటీ సీఎం భట్టి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఇంకా ఎక్కువ రుణాలను అందిస్తే బాగుండేదన్నారు.

బ్యాంకులు రైతులకు అండగా నిలవాలి

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బ్యాంకులు రైతులకు అండగా నిలవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రబీ సీజన్‌కు అవసరమైన కొత్త రుణాలను సకాలంలో అందించాలన్నారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లేలా రుణాలు, మార్కెట్ మద్దతు, ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు కల్పించేందుకు బ్యాంకులు సహకరించాలని కోరారు. దీంతోపాటు అర్హులైన విద్యార్థులకు గరిష్ఠ స్థాయిలో విద్యా రుణాలు అందించాలని, వ్యక్తిగత గృహ రుణాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ), మౌలిక సదుపాయాల రంగాలకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఈ నెలలోనే అమలు చేసేందుకు చర్యలు చేపడుతోందని, ఈ నెల 19 నాటికి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేలా ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. యాసంగి సీజన్‌కు బ్యాంకులు నిర్దేశించుకున్న రూ.38,268 కోట్ల పంట రుణాలను బ్యాంకులు వెంటనే మంజూరు చేయాలన్నారు. ఈ. సమావేశంలో ఆర్థిక శాఖ, విపత్తుల నిర్వహణ శాఖ, ప్రణాళిక శాఖల ముఖ్యకార్యదర్శులు సందీపకుమార్ సుల్తానియా, రాహుల్ బొజ్జా, గౌరవ్ ఉప్పల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి కె.సురేంద్ర మోహన్, బ్యాంకు అధికారులు నీలేశ్ ద్వివేది, మానస గంగోత్రి, చిన్మయ్‌కుమార్, ఉదయ్ భాస్కర్, సుర్జిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లప్పుడూ పార్టీ అండదండలు

భూరికార్డులు మార్పిడి చేసి మానసికంగా వేధించారు

జేసీబీ యంత్రాన్ని సీజ్ చేసి భారీ జరిమానా వేశారు

కొన్నెలో మృతుడు వేముల లక్ష్మణ్‌గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన హరీశ్, పల్లా

కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ రూ.10 లక్షల ఆర్థికసాయం

పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని హరీశ్, పల్లా భరోసా



ప్రజా దీవెన, జనగామ : తెలంగాణ ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్‌గౌడ్‌ది పరోక్షంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే భూరికార్డులు మార్పిడి చేసి, జేసీబీ యం త్రాన్ని సీజ్‌చేసి భారీ జరిమానా విధించి లక్ష్మణ్‌గౌడ్‌ను అనేక రకాలుగా ఒత్తిళ్లకు గురిచేసి మానసికంగా వేధించారని ఆరోపించారు. దీనికితోడు పంటలకు దేవాదుల ద్వారా సాగునీరందక, కరెంటు సరిగా సరఫరాకాక వ్యవసాయంలో నష్టం వచ్చి అప్పులు అయ్యాయని పేర్కొన్నారు.జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నెలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ కార్యకర్త లక్ష్మణ్‌గౌడ్ కుటుంబాన్ని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి ఆయన పరామర్శించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలుచల్లి ఘనంగా నివాళ్లర్పించారు. మృతుడి భార్య స్వప్న, సోదరుడు వేణు, ఇతర కుటుంబసభ్యులతో మాట్లాడి ఆత్మహత్యకు పురిగొల్పిన పరిస్థితులు, అప్పులకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున రూ.10 లక్షల ఆర్థిక సాయం చెక్కును లక్ష్మణ్‌గౌడ్ భార్యకు అందజేశారు. కుటుంబానికి అన్నివిధాలా పార్టీ అండదండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత లక్ష్మణ్‌గౌడ్‌కు చెందిన సొంత జేసీబీ వాహనంపై మైనింగ్ కేసు నమోదుచేసి నెలల తరబడి పోలీస్‌స్టేషన్‌లో పెట్టి భారీ జరిమానా విధించారని తెలిపారు. తన కుటుంబానికి చెందిన ఏడెకరాలతోపాటు మరో ఆరెకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయ చేస్తున్నాడని, ఈ ఏడాది పంటలన్నీ ఎండిపోయి తీవ్రంగా నష్టపోయాడని తెలిపారు. లక్ష్మణ్‌గౌడ్ కుటుంబానికి చెందిన భూమిని తమకు చెందినదంటూ జానారెడ్డి పీఆర్వోగా చెప్తున్న ఓ వ్యక్తి కాంగ్రెస్ నాయకుల ప్రోత్సాహంతో దరఖాస్తు చేసుకుంటే.. ఆ భూమిని జనగామ కలెక్టర్ నిషేధిత జాబితా (ప్రొహిబిషన్ లిస్టు)లో పెట్టి లాక్కునే ప్రయత్నం చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. లక్ష్మణ్‌గౌడ్ కుటుంబం 60, 70 ఏండ్ల నుంచి వారసత్వంగా అనుభవిస్తున్న భూమి తాత, తండ్రి, కుమారుల పేర్లపై ధరణి, భూభారతి, రెవెన్యూ రికార్డుల్లో ఉన్నదని, రైతుబంధు కూడా వచ్చేదని పేర్కొన్నారు. అలాంటి భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆకస్మికంగా రికార్డులు మార్పిడి చేయడంతో దాన్ని అమ్ముకొని అప్పులు తీర్చే అవకాశం సైతం కోల్పోయిన లక్ష్మణ్‌గౌడ్ మరింత మనస్తాపానికి గురయ్యారని తెలిపారు. లక్ష్మణ్‌గౌడ్ ఆర్థిక పరిస్థితి తమ దృష్టికి వచ్చి ఉంటే తప్పకుండా తమ్ముడిని కాపాడుకునే వాళ్లమని తెలిపారు.

లక్ష్మణ్‌గౌడ్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగమిస్తాం

వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, లక్ష్మణ్‌గౌడ్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి కుటుంబానికి పూర్తి అండదండగా ఉంటామని హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. ఇప్పటికే వారి పిల్లలను చదివించే బాధ్యత స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తీసుకున్నారని, పార్టీపరంగా ఆర్థిక సాయం అందించామని గుర్తుచేశారు.

లక్ష్మణ్‌గౌడ్ కుటుంబ బాధ్యత నాదే: ఎమ్మెల్యే పల్లా

తెలంగాణ ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్‌గౌడ్ కుటుంబం ఒంటరిది కాదని, కష్టకాలంలో ప్రతి విషయంలోనూ తాను తోడుగా ఉంటానని, భార్యకు ఉద్యోగం, పిల్లల చదువుల బాధ్యత తనదేనని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. వారిది బీఆర్ఎస్ కుటుంబమని, ఉద్యమకారుల కుటుంబమని, పార్టీ కుటుంబమని స్పష్టంచేశారు. ఎవరెన్ని విమర్శలు చేసినా పట్టించుకోకుండా అండదండగా నిలిచి ఆ కుటుంబాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తమపై ఉన్నదని తెలిపారు. ప్రభుత్వ దవాఖానలో అవకాశం రాకుంటే తన సొంత సంస్థల్లో ఉద్యోగం ఇస్తానని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి ఎలాంటి సహాయం చేయకుండా తమనే విమర్శిస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తీరును తప్పుబట్టారు. గతంలో ఎమ్మెల్యే పదవిని వైఎస్ కాళ్ల దగ్గర పెట్టిన వారు ఇప్పుడు తమను విమర్శించడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. ఉద్యమకారుల పేరుతో రాజకీయం చేస్తూ విమర్శలు చేయడం, దిగజారుడుతనంతో మాట్లాడటం దురదృష్టకరమని ధ్వజమెత్తారు. లక్ష్మణ్‌గౌడ్ కుటుంబం ఎన్నో సంవత్సరాలుగా అనుభవిస్తున్న భూమి విషయంలో ప్రస్తుత కలెక్టర్ ప్రత్యేకంగా స్పం దించి ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

సాగునీటి సౌకర్యం కల్పించాలి

బచ్చన్నపేట, నవంబర్ 10: జనగామ జిల్లా బచ్చన్నపేట మండలానికి సాగునీటి సౌకర్యం లేక పంటలన్నీ ఎండిపోతున్నాయని పోచన్నపేట గ్రామానికి చెందిన పలువురు రైతులు, ప్రజలు మాజీ మంత్రి హరీశ్‌రావుకు మొరపెట్టుకున్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి కొన్నె గ్రామానికి వెళ్తుండగా పోచన్నపేట చేరుకోగానే హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డికి గులాబీ శ్రేణులతోపాటు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి వారు నివాళులర్పించారు.

దేశం కోసం మోదీ తనదైన దృక్కోణంతో పోరాటం

ఆయన తీరు.. నా దారి.. వేర్వేరు
దేశం కోసం ఆయన తనదైన దృక్కోణంలో పోరాడుతున్నారు.. నా దృక్కోణం నాది
ప్రధాని కావడానికి నేను తొలుత ఒప్పుకోలేదు
పార్టీ నాయకుల ఒత్తిడితో చివరికి సరేనన్నాను
నా నిర్ణయంపై రాహుల్, ప్రియాంక వ్యతిరేకత
మన్మోహన్ చేతుల్లో దేశం సురక్షితమని నమ్మే
ఆయన పేరును ప్రధాని పదవికి ప్రతిపాదించా
పీవీ రాజనీతిజ్ఞుడు.. ఆయనతో శత్రుత్వం లేదు
ఇందిర సమక్షంలోనే మేనక అసభ్య పదజాలం
ఆమె వల్లే రాజీవ్-సంజయ్ బంధానికి బీటలు
రాహుల్ కన్నా ముందు బాబు పుట్టి పోయాడు
ఆత్మకథలో సోనియా సంచలన విషయాలు



న్యూఢిల్లీ : దేశం కోసం ప్రధాని మోదీ తనదైన దృక్కోణంలో పోరాడుతుంటే.. తాను తనదైన దృక్కోణంలో పోరాడుతున్నానని.. అంతే తప్ప ఇందులో వ్యక్తిగతమేమీ లేదని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పేరిట రాసిన తన ఆత్మకథలో పేర్కొన్నారు. భారతదేశం గురించి తాను తన కుటుంబసభ్యుల నుంచి, అనేక జాతులు, సంస్కృతులు, భాషలు, మతాలతో కూడిన దేశంపై వారికున్న విశ్వాసం నుంచి నేర్చుకున్నానని.. ఆ భారతదేశం అందరికీ స్వేచ్ఛ, సమానత్వం అనే సూత్రాలపై ఆధారపడి ఉందని, అది ఆధిపత్యానికి వ్యతిరేకమైన భారతదేశం, సమ్మిళితత్వం, లౌకికవాదం, సామాజిక న్యాయం కోసం నిలబడే భారతదేశమని ఆమె వివరించారు. అదే సమయంలో నరేంద్రమోదీ 'భారతదేశ భావన' ఆరెస్సెస్ సిద్ధాంతకర్తల నుంచి, ఆయన పెరిగిన వాతావరణం నుంచి, ఆయనకు ఎదురైన అనుభవాల నుంచి రూపుదిద్దుకున్నదని.. అది ఒక మతానికి, సంస్కృతికి ప్రాధాన్యం ఇస్తుందని సోనియా పేర్కొన్నారు. ఆ భారతదేశంలో అధికార క్రమం, క్రమశిక్షణ, నియంత్రణ కేంద్రంగా ఉంటాయన్నారు. మోదీ రాజకీయ ప్రయాణం తన ప్రయాణానికి పూర్తిగా భిన్నమైన మార్గంలో సాగిందని.. అణగారిన నేపథ్యం నుంచి రాజకీయాల్లో ఈ స్థాయికి చేరడానికి మోదీ ఆరెసెస్సులో అంతర్గతంగా తనదైన శైలిలో పనిచేశారని పేర్కొన్నారు. అలాగే.. మోదీ, తాను కలిసేది అధికారిక సమావేశాల్లోనేనని.. అప్పుడు కూడా ఒకరికొకరం ఎదురుపడ్డప్పుడు ఆయన తనతో పెద్దగా మాట్లాడరని సోనియా వివరించారు. ముఖాముఖి మాట్లాడేటప్పుడు కూడా మోదీ కళ్లల్లోకి చూడరని పేర్కొన్నారు. "నరేంద్ర మోదీ పన్నెండేళ్లుగా దేశ ప్రధానిగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన మూడోసారి ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కానీ, ఈ రోజుకూ ఆయనతో పెద్దగా సంభాషించిందే లేదు. పార్లమెంట్ సెషన్ ముగిసినప్పుడో, ప్రధాన పార్టీల నేతలు స్పీకర్ చాంబర్‌లో కలిసినప్పుడో మేం కలుస్తుంటాం. అలాంటి సమయాల్లో మేం ఒకరికొకరం ఎదురైనప్పుడు నమస్తే అని పరస్పరం పలకరించుకుంటాం అంతే. ఆ సమయంలో ఆయన వేరేవైపు చూస్తారు. కళ్లలోకి చూసి మాట్లాడరు. నేను ఒకసారి అనారోగ్యానికి చికిత్స చేయించుకుని ఆస్పత్రి నుంచి వచ్చినప్పుడు 'బాగున్నారా' అని పలకరించారు. దానికి నేను 'ఇప్పుడు బాగానే ఉన్నా. కృతజ్ఞతలు' అని బదులిచ్చాను" అని సోనియా వివరించారు. మోదీ హయాంలో దేశం ఉదార ప్రజాస్వామ్యాల జాబితాలో భారత్ దిగువకు పడిపోయిందని, దేశంలోని ప్రజాస్వామిక వ్యవస్థలను బీజేపీ క్రమంగా కూల్చేసిందని ఆరోపించారు.

ప్రణబ్ ముఖర్జీ సంకేతాలు..

ప్రధాని కావాలన్న కోరికను ప్రణబ్ ముఖర్జీ ఒకసారి తనతో సూచనప్రాయంగా చెప్పిన సంఘటన గురించి కూడా సోనియా తన పుస్తకంలో ప్రస్తావించారు. "ప్రణబ్‌జీకి అప్పటి ఆర్థికమంత్రి చిదంబరంతో తీవ్ర విభేదాలు ఉండేవి. ఈ క్రమంలోనే 2010లో ఒకసారి ఆయన నా వద్ద తన అసహనాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ నాయకత్వాన్ని మార్చే సమయం ఆసన్నమైందేమో అంటూ నన్ను దిగ్భ్రాంతికి గురిచేశారు. అది ప్రధాని కావాలన్న ఆయన చిరకాల కోరికకు సూచనగా నేను భావించాను" అని పేర్కొన్నారు. అయితే, ఆ సమయంలో తాను సున్నితంగా సంభాషణను వేరేవైపు మళ్లించానని.. దానికి ఆయన నిరాశ చెంది ఉండొచ్చుగానీ, ఆ విషయాన్ని ఆయన మనసులో పెట్టుకున్నట్లు తనకు ఎప్పుడూ అనిపించలేదని వెల్లడించారు. ఇక.. పీవీ నరసింహారావు రాజనీతిజ్ఞుడని ప్రశంసించిన సోనియా.. ఆయనకు తనకు మధ్య శత్రుత్వమేమీ లేదని స్పష్టం చేశారు. తమ మధ్య శత్రుత్వం ఉందని చిత్రీకరించేందుకు కొందరు రాజకీయ నాయకులు, మీడియా వ్యక్తులు ప్రయత్నించారని ఆరోపించారు. రాజీవ్ హత్యపై దర్యాప్తు మందకొడిగా సాగడంపై మాత్రమే తాను బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశానని ఆమె గుర్తుచేశారు. అలాగే.. ఎల్టీటీఈ ఆత్మాహుతి దాడిలో అసువులు బాసిన రాజీవ్‌గాంధీ పార్థివదేహం ఫొటోను తాను ఇప్పటికీ చూడలేదని.. ఆ దృశ్యాలు తనకు కనపడకుండా రాహుల్, ప్రియాంక జాగ్రత్తలు తీసుకున్నారని సోనియా వెల్లడించారు.

నేను ఒప్పుకోలేదు..

2004లో ప్రధానిగా అధికార పగ్గాలు చేపట్టాలని తాను అనుకోలేదని.. తన పిల్లలు ఆ విషయం గురించి అడిగినప్పుడు అదే మాట చెప్పానని సోనియా వెల్లడించారు. "ఎన్నికలకు కొన్ని నెలల ముందు నేను, నా పిల్లలు దీనిపై చర్చించుకున్నాం. ఒకవేళ కాంగ్రెస్ విజయం సాధిస్తే నేను ఆ పదవిని స్వీకరిస్తానా అని వారిలో ఒకరు నేరుగా అడిగారు. అస్సలు స్వీకరించనని నేను చెప్పాను. 'మీరు కచ్చితంగా చెబుతున్నారా?' అని వారు మళ్లీ అడిగితే.. 'నాకు పూర్తి స్పష్టత ఉంది' అని గట్టిగా చెప్పాను." అని ఆమె వివరించారు. తాను ప్రధాని కావాలని రాహుల్, ప్రియాంక ఇద్దరూ కోరుకోలేదని.. అప్పటికింకా వారు తమ నాయనమ్మ (ఇందిరాగాంధీ), తండ్రి హత్యల తాలూకూ గాయాల నుంచి కోలుకోలేదని చెప్పారు. కానీ, తర్వాత పార్టీ నేతలు తనపై చాలా ఒత్తిడి తెచ్చారని, ఆ ఒత్తిడితో సరే అన్నప్పటికీ.. రాహుల్, ప్రియాంకలు భయపడంతో ప్రధాని పదవిని వద్దనుకున్నానని పేర్కొన్నారు.

ఆ స్పష్టత ఉంది..

యూపీఏ హయాంలో పాలనను తాను వెనక నుంచి నడిపానంటూ (బ్యాక్‌సీట్ డ్రైవర్) ప్రతిపక్షాలు, మీడియా దుష్ప్రచారం చేశాయని సోనియా తన పుస్తకంలో పేర్కొన్నారు. దేశం ఆయన చేతుల్లో సురక్షితంగా ఉంటుందని తనకు తెలుసు కాబట్టే.. ప్రధాని పదవికి ఆయన పేరు ప్రతిపాదించినట్టు తెలిపారు. ప్రధాని మన్మోహన్ సింగేనన్న స్పష్టత తనకు ఎప్పుడూ ఉందని.. ఆ సమయంలో కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆయనకు తన అభిప్రాయాలను చెప్పేదాన్ని, సలహాలు, సూచనలు ఇచ్చేదాన్ని, కొన్నిసార్లు ఆయనతో విభేదించేదాన్ని స్పష్టం చేశారు. "మన్మోహన్ సారథ్యంలో ప్రభుత్వం, నా నేతృత్వంలో పార్టీ.. అనే అలిఖిత అధికారాల విభజన ఎప్పుడూ ఉండేది" అని వివరించారు.

విషాదకరం.. సిగ్గుచేటు..

1984లో చేపట్టిన ఆపరేషన్ బ్లూస్టార్ తర్వాతి భయానక దృశ్యాలను చూసి నాటి ప్రధాని ఇందిరాగాంధీ కన్నీరుమున్నీరయ్యారని సోనియా వెల్లడించారు. స్వర్ణదేవాలయంలో సైనిక చర్య ముగిసిన తీరు చూసి ఇందిర కళ్లల్లో దుఃఖమే కాక.. తీవ్ర వేదన, పశ్చాత్తాపం స్పష్టంగా కనిపించాయని ఆమె తన ఆత్మకథలో పేర్కొన్నారు. అలాగే.. ఇందిరాగాంధీ హత్యానంతరం జరిగినసిక్కు వ్యతిరేక అల్లర్లను దేశ చరిత్రలోనే అత్యంత విషాదకరం, సిగ్గుచేటైన అధ్యాయంగా సోనియా అభివర్ణించారు. తన తల్లి హత్యకు సంబంధించి రాజీవ్‌గాంధీ మనసులో ఎవరిపైనా ద్వేషం లేదని ఆమె స్పష్టం చేశారు. అప్పట్లో సిక్కులపై జరిగిన దాడులను ఆయన సమర్థించలేదని.. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే శాంతి కోసం జాతినుద్దేశించి ప్రసంగించారని, 'రక్తం చిందించొద్దు.. ద్వేషాన్ని వీడండి' అన్న ఇందిరాగాంధీ మాటలను గుర్తుచేశారని వెల్లడించారు. ఇక ఎమర్జెన్సీ విషయానికి వస్తే.. ఎలాంటి రాజ్యాంగబద్ధ అధికార హోదాలో లేనప్పటికీ ఎమర్జెన్సీ సమయంలో తీసుకున్న నిర్ణయాల్లో కీలకపాత్ర సంజయ్‌గాంధీదేనని సోనియా పేర్కొన్నారు. ఆయన్ను 'ఆత్రుత పడే వ్యక్తి'గా ఆమె అభివర్ణించారు. నాటి అల్లకల్లోల పరిస్థితుల వల్ల గత్యంతరం లేక అత్యయిక స్థితిని విధించినప్పటికీ.. ప్రధాని ఇందిరాగాంధీ ఎప్పుడూ లోలోపల ప్రశాంతంగా లేరని, దానివల్ల ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారారన్న విషయాన్ని ఆమె గ్రహించారని వెల్లడించారు. సంజయ్‌గాంధీ దూకుడు వైఖరి ఇందిరను తీవ్ర మానసిక ఒత్తిడిలోకి నెట్టేసినట్టు తెలిపారు. అలాగే.. గోధ్రా రైలు దహనం అనంతరం జరిగిన గుజరాత్ అల్లర్ల బాధితులను పరామర్శించేందుకు అఖిలపక్ష బృందంతో కలిసి వెళ్లినప్పుడు హృదయాన్ని కలచివేసే దృశ్యాలను చూసినట్టు సోనియా తన ఆత్మకథలో రాశారు. ఒక తండ్రి తన కుమార్తెను చేతుల్లో ఎత్తుకుని తమ వద్దకు వచ్చి విలపించాడని.. "నా కుమార్తెపై ఆ రాక్షసులు పదే పదే అత్యాచారానికి పాల్పడ్డారు.. మీరే మాకు సాయం చేయాలి' అంటూ దీనంగా వేడుకున్నాడని పేర్కొన్నారు.

ఇందిర కోపం చూసివణికిపోయేదాన్ని

ఇందిరకు కోపం వస్తే.. నేను వణికిపోయేదాన్ని. ఆమె కోపతాపాలు సిబ్బందిని నిశ్చేష్టులను చేసేవి. పార్లమెంట్‌లో అధికార-విపక్షసభ్యుల మధ్య వాగ్వాదాలు జరిగిన సందర్భాల్లో, భోజన సమయంలో ఇందిర చాలా కోపంగా కనిపించేవారు. ఓసారి డైనింగ్ టేబుల్ వద్ద తీవ్ర ఆవేశంలో ఆమె, ప్లేటును విసిరికొట్టారు. మరోసారి అపాయింట్‌మెంట్ గురించి తనకు గుర్తుచేయడాన్ని ఒకరు మరిచిపోతే.. ఆమె ఆవేశంలో గదిలో అటూ ఇటూ తిరుగుతే ఆ వ్యక్తి రూంలో ఓ మూలన స్థాణువులా నిల్చుండిపోయాడు. ఆమె కోపాన్ని చూసి తొలినాళ్లలో నేను కంగారుపడటాన్ని చూసి రాజీవ్.. "భయపడకు. అమ్మ కోపం చప్పున చల్లారుతుందిలే" అని చెప్పారు.

రెండుసార్లు క్యాన్సర్‌తో పోరాడా

అప్పుడప్పుడూ ఆస్తమాతో పాటు ఎలర్జీ, కడుపునొప్పి వంటి సమస్యలు తప్ప నాకు తీవ్రమైన అనారోగ్య సమస్యలేమీ ఉండేవి కావు. కానీ రెండుసార్లు నేను క్యాన్సర్‌తో పోరాడాను. 2010లో రొమ్ము క్యాన్సర్ బారిన పడినట్లు తెలియగానే తీవ్ర ఆందోళన, ఒత్తిడికి గురయ్యాను. రాహుల్, ప్రియాంక సూచనతో సర్ గంగారామ్ ఆస్పత్రిలో అదే ఏడాది శస్త్రచికిత్స చేయించుకున్నాను. ఏడాదయ్యాక.. క్లోమ క్యాన్సర్ ఉన్నట్లు తేలడం నన్ను, పిల్లలను దిగ్భ్రమపరిచింది. ఈసారి అందరూ ధైర్యం చెప్పినప్పటికీ.. ఇది మెటస్టాటిక్ క్యాన్సర్ (విస్తరించే క్యాన్సర్) కాదు కదా? "నేను దీన్నుంచి బయటపడగలనా" అనే ఆందోళన నన్ను వేధించింది. రెండోసారి శస్త్రచికిత్సకు సంబంధించి అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు, అతికొద్ది మంది ప్రభుత్వ పెద్దలకే తెలుసు.

రాజీవ్ నావైపు చేయి చాచాడు

2016లో ఐదుగంటలకుపైగా సాగిన యూపీ వారాణసీ ఎన్నికల ర్యాలీలో నేను స్పృహ తప్పి పడిపోయాను. నన్ను వెంటనే విమానంలో ఢిల్లీకి తరలించారు. నెమ్మదిగా కళ్లు తెరుస్తూనే మళ్లీ స్పృహ కోల్పోతున్నాను. ఆ సమయంలో రాజీవ్.. నావైపు చేయిచాచి, అంతా బాగుంటుంది అంటూ భరోసా ఇస్తూ నవ్వుతున్నట్లు నాకు అనిపించింది. నాటి ర్యాలీలో అలసట కారణంగా కింద పడటంతో నా భుజం విరిగింది. శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది.

ఇరాన్‌పై అవసరమైతే
మళ్లీ దాడులు

ఆ దేశ మిలిటరీని పూర్తిగా దెబ్బతీశాం.. అవసరమైతే మళ్లీ దాడులకు వెనుకాడబోం:
ట్రంప్ ప్రకటనతో 90 డాలర్లకు దిగివచ్చిన ముడి చమురు

వాషింగ్టన్/న్యూఢిల్లీ : ఇరాన్‌పై యుద్ధం ఇక దాదాపుగా ముగిసినట్లేనని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పారు. ఇకముందు ఇరాన్‌పై భారీ స్థాయిలో దాడులను తిరిగి ప్రారంభించే అవకాశం లేదని సంకేతాలు ఇచ్చారు. మధ్యంతర ఎన్నికల్లో ట్రంప్‌కు చెందిన రిపబ్లికన్ పార్టీ ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. దీనితో పశ్చిమాసియాలో పరిస్థితులు చక్కబడతాయని, హోర్మూజ్ తెరుకుంటుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. చమురు ధరలు దిగివస్తున్నాయి. మంగళవారం బ్రెంట్ క్రూడ్ సుమారు మూడు శాతం పడిపోయి బ్యారెల్‌కు 90 డాలర్లకు చేరింది. అమెరికా, ఇరాన్ మధ్య శాంతిచర్చల కోసం మధ్యవర్తిత్వం చేస్తున్న ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్‌తో శ్వేతసౌధంలో భేటీ అయిన ట్రంప్ అనంతరం మీడియాతో మాట్లాడారు. "ఇరాన్ మిలిటరీని పూర్తిగా దెబ్బతీశాం. అణుశుద్ధి సామర్థ్యంలో 85శాతం ధ్వంసం చేశాం. ఇరాన్ ఇప్పుడు చర్చల కోసం మర్యాదగా మాట్లాడుతోంది. దీనితో యథాతథ స్థితి కొనసాగించాలని భావిస్తున్నాం. ఇరాన్ అణు కార్యక్రమంపై ఒప్పందం కుదిరి, హోర్మూజ్ జలసంధి తెరుచుకుంటే.. ఆ దేశంపై దాడులు చేసే అవకాశం తక్కువ. కానీ చర్చలు విఫలమైనా, పరిణామాలు మళ్లీ మొదటికి వచ్చినా.. మళ్లీ దాడులకు వెనుకాడబోం" అని ట్రంప్ పేర్కొన్నారు.

ప్రతిరోజూ ట్రంప్‌కు నెతన్యాహు ఫోన్

ఇజ్రాయెల్ ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు ఎదుర్కొన్న ఆ దేశ ప్రధాని నెతన్యాహు ఇరాన్‌పై మళ్లీ దాడులు చేసి, పరువు కాపాడుకోవాలని భావించారు. ఈ క్రమంలో ప్రతిరోజూ ట్రంప్‌కు ఫోన్ చేసి యుద్ధం మొదలుపెడదామా అని అడుగుతూ వచ్చారు. ముఖ్యంగా అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లు ఓడిపోయిన తర్వాత దాడుల కోసం తీవ్రంగా ఒత్తిడి చేశారు. కానీ ఎన్నికల ఫలితాలు, సలహాదారుల సూచనలు, గల్ఫ్‌లోని మిత్రదేశాల విజ్ఞప్తి మేరకు.. ఇరాన్‌పై దాడి వద్దని, దౌత్యపరిష్కారానికి ప్రయత్నిద్దామని ట్రంప్ స్పష్టం చేస్తూ వచ్చారు. శ్వేతసౌధంలోని కీలక అధికారులను ఉటంకిస్తూ.. ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక ఈ వివరాలు వెల్లడించింది.

7 షరతులకు అంగీకరిస్తేనే విరమణ: ఇరాన్

ఇరాన్‌పై ఇక ముందు దాడులు చేసే అవకాశం లేనట్లేనన్న ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్ మొహ్సెన్ రెజాయి స్పందించారు. తమ ఏడు షరతులకు అమెరికా అంగీకరిస్తేనే యుద్ధ విరమణకు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు ముగింపు పడుతుందని ప్రకటించారు. ఇరాన్‌పై యుద్ధంతో అమెరికా ప్రభుత్వంలో చీలికలు వచ్చాయని వ్యాఖ్యానించారు. పశ్చిమాసియాలో పరిణామాలు మారిపోయాయని, పరిస్థితి ఇకపై మునుపటిలా ఉండబోదని స్పష్టం చేశారు. "యుద్ధం ముగియాలంటే.. ఇరాన్‌తోపాటు హెజ్బొల్లా, హుతీలపైనా దాడులు నిలిపివేయాలి. హోర్మూజ్ బయట అమెరికా నౌకాదళ దిగ్బంధాన్ని వెంటనే ఎత్తివేయాలి. అన్ని సముద్ర రవాణా మార్గాలను పునరుద్ధరించాలి. ఇరాన్‌పై ఆర్థిక ఆంక్షలు ఎత్తివేయాలి. విదేశాల్లో స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులను విడుదల చేయాలి. ఇరాన్ అంతర్గత అంశాల్లో ఎలాంటి జోక్యం చేసుకోకూడదు. పశ్చిమాసియా నుంచి అమెరికా స్థావరాలను ఖాళీ చేయాలి" అని రెజాయి పేర్కొన్నారు.

అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌పై అభిశంసన!

ఇరాన్‌తో యుద్ధం, ఇతర అంశాల్లో చట్టవిరుద్ధంగా వ్యవహరించారంటూ అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌పై అభిశంసనకు ప్రయత్నం మొదలైంది. ప్రతిపక్ష డెమోక్రాట్లు కాకుండా సొంత రిపబ్లికన్ పార్టీకి చెందిన ఎంపీ థామస్ మాసీ ప్రతినిధుల సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టడం గమనార్హం. అమెరికా పార్లమెంటు కాంగ్రెస్ అనుమతి లేకుండా ఇరాన్‌పై యుద్ధం, కాంగ్రెస్ ఆదేశాలను పాటించకపోవడం, 60రోజుల యుద్ధ పరిమితిని ఉల్లంఘించడం, పౌరుల ప్రాణాల రక్షణలో నిర్లక్ష్యం కరీబియన్ సముద్రంలో పడవలపై దాడులు, వెనెజువెలా అధ్యక్షుడి అరెస్టు, యెమెన్‌పై దాడుల అంశాల్లో యుద్ధ అధికారాల చట్టాన్ని ఉల్లంఘించడం.. తదితర ఆరోపణలతో అభిశంసనకు తీర్మానం పెట్టారు. అయితే ప్రస్తుతం ప్రతినిధుల సభ, సెనేట్ రెండింటిలోనూ రిపబ్లికన్లకు మెజారిటీ ఉంది. మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రాట్లు గెలిచినా.. వారు జనవరిలో బాధ్యతలు స్వీకరిస్తారు. ఈ లెక్కన తాజా అభిశంసన నెగ్గే అవకాశాలు దాదాపు లేవని నిపుణులు చెబుతున్నారు.

వివాహేతర బంధానికి మూల్యం రూ.70వేల కోట్లు

ఒక్క రోజులోనే కోల్పోయిన ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్

న్యూఢిల్లీ : చైనా మహిళ అలిస్‌తో వివాహేతర సంబంధం, ఆమె చైనా కోసం గూఢచర్యం చేసిందన్న ఆరోపణల నేపథ్యంలో ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ సంపద ఒక్కరోజులోనే ఏకంగా రూ.70వేల కోట్లు తరిగిపోయింది. సోమవారం అమెరికాలో ట్రేడింగ్ ప్రారంభమైన తొలి 30నిమిషాల్లోనే ఎన్విడియా షేర్లు 7.4బిలియన్ డాలర్ల మేరకు నష్టపోయాయి. దీంతో, జెన్సన్ నికర ఆస్తి విలువ 154బిలియన్ డాలర్లకు పడిపోయింది. ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో 8వ స్థానంలో ఉన్న ఆయన 10వ స్థానానికి పడిపోయారు. అలాగే, మంగళవారం మార్కెట్‌లో ఎన్విడియా షేర్ విలువ 6 శాతం మేర పతనమైంది. ఎన్విడియా కంపెనీ మార్కెట్ విలువ పడిపోయింది. దీంతో ఎన్విడియాను వెనక్కు నెట్టి ప్రపంచంలోనే రెండో అత్యంత విలువైన సంస్థ మైక్రోసాఫ్ట్ నిలిచింది. ఇదిలా ఉండగా, జెన్సన్‌పై గూఢచర్యం సముద్రంలో నీటిబిందువు లాంటిదని అమెరికా టెక్ సంస్థలపై చైనా ముప్పును అంచనా వేసే 'స్ట్రాటజీ రిస్క్' సంస్థ సీఈవో ఐజాక్ స్టోన్‌ఫిష్ అన్నారు. చైనా గూఢచర్య నెట్‌వర్క్ అమెరికాలో మరింత లోతుగా, బలంగా విస్తరించి ఉందని అభిప్రాయపడ్డారు. అమెరికాలోని ఎన్నో కంపెనీలు, ముఖ్యంగా ఫార్చూన్ 500 జాబితాలో ఉన్న కంపెనీల సీఈవోలు, ఉన్నతస్థాయుల్లో ఉన్నవారిపై ఇప్పటికే చైనా గూఢచర్యం చేస్తుందేమోనన్నారు.

హసీనా బంగ్లాదేశ్‌కు వస్తే ఉరిశిక్ష తప్పదు!

బంగ్లాదేశ్ హెచ్చరిక.. డిసెంబర్‌లో వస్తానన్న షేక్ హసీనా

ఢాకా : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తిరిగి స్వదేశంలో అడుగుపెడితే ఆమెకు ఉరిశిక్ష అమలు చేయడం మినహా ఆమెకు మరో మార్గం లేదని బంగ్లాదేశ్ ప్రాసిక్యూషన్ తేల్చిచెప్పింది. ఉద్యమకారుల అణచివేతకు హసీనానే బాధ్యురాలు అంటూ ఆమెకు బంగ్లాదేశ్ ఇంటర్నేషనల్ కోర్టు మరణ శిక్ష విధించిన సంగతి తెలిసిందే. ఆమె ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌కు తిరిగి వస్తానని ప్రకటించారు. ఉరి తీస్తారని తెలిసి కూడా ప్రజల పట్ల ఉన్న బాధ్యతతోనే తిరిగి వస్తున్నట్లు ఇటీవల పేర్కొన్నారు. డిసెంబర్‌లో హసీనా పునరాగమనం ఖాయమనే ప్రచారం నేపథ్యంలో బంగ్లాదేశ్ రాజధాని ఢాకా రణరంగంగా మారింది. నగర వ్యాప్తంగా ఇప్పటివరకు 50కి పైగా నాటుబాంబులు పేలగా, దుండగులు ఎనిమిది బస్సులకు నిప్పుపెట్టారు. షేక్ హసీనా నేతృత్వంలోని అవామీలీగ్ మద్దతుదారులు బంగ్లాదేశ్‌లో అస్థిరత సృష్టించడానికే దాడులకు తెగబడుతున్నారని ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం ఆరోపిస్తుండగా, ప్రభుత్వం కావాలనే తమ వారిపై బురద జల్లుతోందని అవామీలీగ్ విమర్శిస్తోంది.

81 ఏళ్ల వయసులో బుకర్ ప్రైజ్!

బ్రిటిష్ రచయిత జాన్ హారిసన్‌కు అరుదైన గౌరవం

లండన్ : బ్రిటిష్ రచయిత ఎం.జాన్ హారిసన్ ప్రతిష్ఠాత్మక బుకర్ ప్రైజ్-2026ను గెలుచుకున్నారు. ఆయన రచించిన 'ది ఎండ్ ఆఫ్ ఎవ్రీథింగ్' నవలకు ఈ పురస్కారం దక్కింది. 81 ఏళ్ల వయసులో బుకర్ ప్రైజ్ అందుకున్న అత్యంత పెద్ద వయస్కుడైన రచయితగా హారిసన్ రికార్డు సృష్టించారు. ఆరు దశాబ్దాలుగా రచనా రంగంలో కొనసాతున్న ఆయన రాసిన ఈ నవల కేవలం 198 పేజీలతో ఈ ఏడాది షార్ట్‌లిస్ట్‌లో అతి చిన్న నవలగా నిలిచింది. ఈ నవల పాఠకుల్లో ఆశావాదాన్ని నింపుతుందని బుకర్ ప్రైజ్ న్యాయనిర్ణేతల కమిటీ పేర్కొంది. తుదిజాబితాలో ఆరు నవలలను పరిశీలించి హారిసన్ నవలను ఎంపిక చేసినట్లు కమిటీ వెల్లడించింది.

అజిత్ దోవల్‌పై అసత్య ఆరోపణలు

రా మాజీ అధిపతి సమంత్ గోయల్‌కు కూడా..
ఉగ్రవాది పన్నూ 'హత్యకు కుట్ర' కేసులో జారీ
గత నెల 9న వాషింగ్టన్‌లోని భారత ఎంబసీకి సమన్లు
తీవ్రంగా ఖండించిన విదేశాంగ శాఖ
భారతీయ ఉన్నతాధికారుల మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వ్యాఖ్య

న్యూఢిల్లీ : ఉగ్రవాది గుర్పత్‌వంత్ సింగ్ పన్నూ ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో భారత ప్రభుత్వానికి అమెరికా విదేశాంగశాఖ సమన్లు జారీ చేసింది. పన్నూ ఈ కేసులో ప్రతివాదులుగా జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రీసెర్చ్ అండ్ ఎనాలిసిస్ వింగ్(రా) మాజీ అధిపతి సమంత్ గోయల్‌తోపాటు పలువురు భారతీయ అధికారుల పేర్లను పేర్కొన్నాడు. తద్వారా వీరందరికీ అమెరికా సమన్లు జారీ చేసినట్లయ్యింది. గత నెల 9వ తేదీన సదరు సమన్లను అమెరికా విదేశాంగశాఖ.. వాషింగ్టన్‌లోని భారతీయ రాయబార కార్యాలయానికి పంపించింది. గుర్పత్‌వంత్ సింగ్‌కు అమెరికా పౌరసత్వం ఉంది. తనను హత్య చేయించటానికి భారత ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపిస్తూ గతంలో ఆయన కేసు దాఖలు చేశాడు. నిఖిల్‌గుప్తా అనే భారతీయుడిని ఈ మేరకు నియమించారని పేర్కొన్నాడు. ఈ కేసులో అమెరికాలో పోలీసులు దర్యాప్తు జరిపారు. ఈ క్రమంలో నిఖిల్‌గుప్తా 2023 జూన్‌లో చెక్ రిపబ్లిక్‌లోని ప్రేగ్‌లో అరెస్టయ్యాడు. అతడిని ఆ దేశం

న్యూజెర్సీ అంతా 'దీపావళి' చెత్త!

భారతీయులు భారీగా బాణసంచా కాల్చడంతో చెత్తమయమైన రోడ్లు, వీధులు
వాయు, ధ్వని కాలుష్యంతో ఇబ్బందులు
అగ్నిమాపక శకటాలు, నీటి క్యానన్లతో చెత్త తొలగింపు.. వీడియోలు వైరల్
పౌర స్పృహపై సామాజిక మాధ్యమాల్లో చర్చ



వాషింగ్టన్ : దీపావళి పండుగకు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు.. పోటాపోటీగా బాణసంచా కాల్చడమూ సాధారణమే. కానీ అమెరికాలోని న్యూజెర్సీలో భారతీయులు జరుపుకొన్న దీపావళి మాత్రం తీవ్ర విమర్శలు దారితీసింది. న్యూజెర్సీ సిటీ, ఇండియా స్ట్రీట్ తదితర ప్రాంతాల్లో భారతీయులు రోడ్లు, వీధుల్లో భారీగా బాణసంచా కాల్చారు. ఆ సమయంలోనే ధ్వని, వాయు కాలుష్యం జరుగుతోందన్న ఆగ్రహం వ్యక్తమైంది. రాకపోకలకు అంతరాయం కలగడంతో పోలీసులు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. ఇక భారతీయులు కాల్చిన బాణసంచా వ్యర్థాలు, బూడిద, అట్టపెట్టెలు, ఇతర చెత్తతో రోడ్లన్నీ నిండిపోయాయి. ఆ చెత్త తొలగింపు, రోడ్లు, వీధులను శుభ్రం చేయడం సమస్యగా మారింది. అక్కడి అధికారులు అగ్నిమాపక శకటాలను తీసుకొచ్చి శక్తివంతమైన నీటి క్యానన్ల ద్వారా శుభ్రం చేశారు. దీనంతటినీ చూడడానికి జనం గుమికూడటంతో పోలీసులు మళ్లీ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఇది విదేశాల్లో భారతీయ పండుగల నిర్వహణ, పౌర స్పృహపై చర్చకు దారితీసింది. భారతీయులు ప్రాచీన సంస్కృతి గురించి మాట్లాడుతున్నారే తప్ప... ఒక దేశంలో అతిథులుగా ఉంటున్నామన్న సంగతిని మరిచిపోతున్నారనే విమర్శలు వెల్లువెత్తాయి. ఇలాగే చేస్తే అందర్నీ అమెరికా నుంచి మూకుమ్మడిగా పంపించివేయడం ఖాయమంటూ వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నేలతీరు మేర మాత్రమే పంటలను సాగుచేయాలి

నల్లగొండ కలెక్టర్ చంద్రశేఖర్ కీలక అప్పీల్

ధాన్యం కొనుగోళ్లలో గన్నీ బ్యా గులు, లారీలు, హమాలీల కొరత లేకుండా చూడాలి



ప్రజా దీవెన, హాలియా: రైతులు భూముల నేల స్వభావం, నీటి లభ్యతను బట్టి పంటలు సాగు చేయాలని, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను ఎంచుకోవడం ద్వారా మంచి ఆదాయం పొం ద వచ్చని జిల్లా కలెక్టర్ బి. చంద్రశే ఖర్ అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, లారీ లు, హమాలీల కొరత లేకుండా చూసి, ధాన్యం కొనుగోళ్లు, లోడిం గ్ ప్రక్రియను వేగవంతం చేయాల ని అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన అను ము ల మండలం పులిమామిడి గ్రా మంలోని ఐకేపీ ధాన్యం కొను గో లు కేంద్రాన్ని సందర్శించి కొనుగో ళ్ల తీరును పరిశీలించారు. కొను గోలు కేంద్రంలో సంఘబంధం స భ్యులు, హమాలీలు గన్నీ బ్యా గుల లభ్యత, ధాన్యం కొనుగోళ్ల కు సంబంధించిన రికార్డులు, సీరి యల్ నంబర్ల నిర్వహణ తదితర వివరాలను అడిగి తెలుసుకు న్నారు. ఇప్పటివరకు 64 మంది రైతులు ధాన్యం తీసుకువచ్చినట్లు కొను గోలు కేంద్రం నిర్వాహకులు వివ రించగా, రైతులకు ఎలాంటి ఇ బ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలని కలెక్టర్ అ న్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సీరియల్ నంబర్ల ప్ర కారం కొనుగోలు చేయాలని, కేం ద్రంలో మద్దతు ధర వివరాలతో కూడిన బ్యానర్ ఏర్పాటు చేయా లని ఆదేశించారు. ఈ సందర్భం గా పక్కనే ఉ న్న రైతు గంగయ్య ను ధాన్యం తీసుకువచ్చి ఎన్ని రో జులు అయిందని, సీరియల్ నం బర్ ఎంత అని అడిగి తెలుసుకు న్నారు. తనకు 13వ సీరియల్ నంబర్ వచ్చినట్లు రైతు తెలిపా రు. ధాన్యం కొనుగోళ్లకు అవసర మైన గన్నీ బ్యాగులను వెంటనే సరఫరా చేయాలని, లారీలను పంపించి ధాన్యాన్ని త్వరితగతి న లోడింగ్ చేయించాలని సంబం ధిత అధికారులను కలెక్టర్ ఆదే శించారు. హమాలీ కూలీలను కూడా అం దుబాటులో ఉంచాలని, గన్నీ బ్యాగులు, లారీలు, హమాలీల కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవా లని స్పష్టం చేశారు. ధాన్యం కొ నుగోలు కేంద్రంలో జియో ట్యాగిం గ్ ప్రక్రియను కూడా పరిశీలించా రు. అనంతరం రైతులతో మాట్లా డుతూ రైతులు నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకొని తక్కువ నీరు అవసరమయ్యే పంటలు, ఆరు తడి పంటలను సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. రెండు ఎక రాల భూమి ఉన్న రైతులు అవస రాన్ని బట్టి ఒక ఎకరంలో మాత్ర మే వరి సాగు చేసి, మిగిలిన భూ మిలో తక్కువ నీటితో పండించే పంటలను సాగు చేసేలా ఆలో చించాలని తెలిపారు. సన్న రకం వరి సాగు చేయాల నుకునే రైతులు ప్రభుత్వం సూ చించిన రకాలను ఎంపిక చేసు కొని సాగు చేపట్టాలని అన్నారు. రైతులకు ప్రభుత్వం అన్ని విధా లుగా అండగా ఉంటుందని భరో సా ఇచ్చారు. కుసుమ పంట సా గుపై రైతులు ఆసక్తి చూపాలని, గ్రామంలో కుసుమ పంటకు సం బంధించిన మార్కెటింగ్ సదు పా యాలను కల్పించేలా చర్యలు తీ సుకుంటామని , గ్రామపంచాయ తీ పరిధిలోనే మార్కెట్ ఏర్పాటు చేయడంతో పాటు, పంట ప్రాసె సింగ్ చేసుకునేందుకు యూనిట్ ఏర్పాటు చేసే అవకాశాలను పరి శీలిస్తామని చెప్పారు. రైతులు సంఘటితంగా ఏర్పడి సామూ హిక వ్యవసాయం చేస్తే మరింత ప్రయోజనం ఉంటుందని సూచిం చారు. గ్రామంలో సోలార్ విద్యు త్ వ్యవస్థను ఏర్పాటు చేసుకునే అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలో పాత వైరింగ్‌ను మార్చి, సోలార్ విద్యుత్ వ్యవస్థను సమర్థవం తంగా నిర్వహించేలా ప్రణాళిక రూపొందిస్తే విద్యుత్ వినియోగం లో ప్రయోజనం ఉంటుందని తెలి పారు. గ్రామంలో కోతుల బెడద ఎక్కువ గా ఉందని సర్పంచ్ కలెక్టర్ దృ ష్టికి తీసుకురాగా, గ్రామపంచా యతీ నిధులతో కోతులను ప ట్టించి నల్లమల అడవుల్లో వదిలే లా చర్యలు తీసుకోవాలని సూ చించారు. గ్రామంలో గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబా లను గుర్తించి వారికి మొదటి ప్రా ధాన్యతనిస్తూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిర్మాణాలు చే ప ట్టేలా చూడాలని సర్పంచ్‌కు సూ చించారు. భవిష్యత్తులో నీటి కొ రతను అధిగమించేలా రైతులకు పంటల మార్పిడిపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదే శించారు. జిల్లా వ్యవసాయ అధి కారి వినోద్ కుమార్ ,ఇన్చార్జ్ డి ప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్ కు మార్,సర్పంచ్ అరుణ, సత్యనా రాయణ రెడ్డి,ఏ ఈ ఓ మహేష్, జిపి ఓ స్వామి, నరేష్ , ఉన్నారు.

వారంలో గోదాముల నిర్మాణా నికి శంకుస్థాపన

హాలియా : మహిళా సంఘా ల ఆధ్వర్యంలో కోల్డ్ స్టోరేజ్, గో దాముల నిర్మాణానికి వారంలో శం కుస్థాపన చేయాలని జిల్లా క లెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన అనుము ల మండలం శ్రీనాధపురం గ్రామం లో పంట పొలాల వద్ద రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఎల్ నినో పరిస్థితుల దృ ష్ట్యా నీటి ల భ్యత తక్కువగా ఉన్నందున ఆ రుతడి పంటలు, తక్కువనీరు అ వసరమయ్యే పంట లు,మార్కె ట్ లో డిమాండ్ ఉన్న పంటలు పండించాలని కలెక్టర్ అన్నారు. రైతులు పండించిన ఉ త్పత్తుల ను కోల్డ్ స్టోరేజ్ లలో భ ద్రపరిచి మంచి ధర వచ్చినప్పుడు అ మ్ముకోవడం ద్వారా వారి ఉత్ప త్తులకు అధిక లాభాలు పొంద వ చ్చని అన్నారు. ఇందుకు రైతు లందరూ కలిసి ముందుకు వస్తే మహిళా సంఘాల ఆధ్వ ర్యంలో కోల్డ్ స్టోరేజ్ లు, గోదాముల ని ర్మాణానికి ప్రభుత్వం ద్వారా చ ర్యలు తీసుకుంటామని చెప్పా రు. విబీజీ రామ్ జీ పథకం కింద గో దాముల నిర్మాణం చేపట్టేలా ప్ర ణాళిక రూపొందిస్తామని, మ హి ళా సంఘాలకు అనువైన భూమి అందుబాటులో ఉంటే వారం రో జుల్లోనే శంకుస్థాపన చేసేలా చ ర్యలు తీసుకుంటామని వెల్లడిం చారు. కోల్డ్ స్టోరేజ్, గోదాముల స దుపాయం అందుబాటులోకి వ స్తే రైతులు తమ పంట ఉత్పత్తు లను నిల్వ చేసుకొని మార్కెట్లో మంచి ధర వచ్చినప్పుడు విక్ర యించుకునే అవకాశం ఉంటుం దని తెలిపారు. ఇందుకోసం రై తులందరితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి గోదాముల ని ర్మా ణం, పంటల సాగు, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పిం చాలని జిల్లా అధికారులను ఆ దేశించారు. ప్రభుత్వం వ్యవసాయానికి అవ సరమైన విద్యుత్ సరఫరా అంది స్తుందని, అయితే రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటల ఎంపిక చేసు కోవాలని తెలిపారు. వాతావరణ పరిస్థితు లకు అనుగుణంగా సాగు విధా నాలను మార్చుకుంటూ, నీటిని పొదుపుగా వినియోగించు కొని అధిక ఆదాయం వచ్చే పం టల సాగుపై దృష్టి సారించాలని రైతు లకు సూచించారు. ఎల్ నినో కార ణంగా ప్రస్తుతం అందుబాటు లో ఉన్నంత నీరు కూడా రానున్న రోజుల్లో ఉండకపోవచ్చని, దీ ని ని దృష్టిలో పెట్టుకొని రైతులు త క్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేయాలనిమార్కెట్లో డిమాండ్, ధరలు ఉన్న పంటలను గుర్తించి సాగు చేయాలని, పంట చేతికి వ చ్చే సమయానికి మార్కెట్ పరిస్థి తులు ఎలా ఉంటాయో ముందు గానే పరిశీలించాలని సూచించా రు. 100 రోజుల్లో చేతికి వచ్చే పం టలకు మార్కెట్లో ఎంత మేరకు గిరాకీ ఉందో తెలుసు కొని సాగు నిర్ణయాలు తీసుకోవాలని, శ్రీరా మనవమి వరకు పరిస్థితులను గమనించి తదుపరి సాగుపై నిర్ణ యం తీసుకోవాలని రైతులకు సూచించారు. చిక్కుడు, మిను ములు, కందులు వంటి ఆ రుత డి పంటలను సాగు చేయాలని తెలిపారు. రైతుల్లో డిగ్రీలు చ దు వుకున్న వారు కూడా ఉన్నారని, వారు వ్యవసాయంలో నూతన ఆలో చనలతో ముందుకు రావాలని కలెక్టర్ పిలుపుని చ్చా రు. జిల్లా వ్యవసాయ శాఖ అధి కారి వినోద్ కుమార్, ఉద్యాన శా ఖ అధికారి శేఖర్, డిప్యూటీ త హసిల్దార్ ప్రవీణ్ కుమార్, సర్పం చ్ మల్ రెడ్డి సీతమ్మ ఉన్నారు.

నల్లగొండలో దారుణం..

పోలీస్ క్వార్టర్స్‌లో మహిళా హోంగార్డు హత్య, భార్యాభర్తల మధ్య వి వాదంతో బండకేసి తలపై కొట్టిన భర్త

తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి.. నిందితుడిని అదుపులోకి తీసు కున్న పోలీసులు



ప్రజా దీవెన, నల్లగొండ క్రైమ్: నల్లగొండ జిల్లా కేంద్రంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. పోలీస్ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న మహిళా హోంగార్డు భర్త చేతిలో హత్యకు గురైంది. కుటుంబ కల హాలు చివరకు హత్యకు దారితీ యడంతో పోలీసు వర్గాల్లో తీవ్ర కలకలం రేగింది.నల్లగొండ రూర ల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పో లీ స్ క్వార్టర్స్‌లో మంగళవారం ఈ ఘ ఎటన జరిగింది. హెడ్‌క్వార్ట ర్స్‌లో హోంగార్డుగా విధులు నిర్వ హిస్తున్న మహబూబ్ బీ (43)ను ఆమె భర్త సతీష్ హత్య చేసిన ట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసుల ప్రాథమిక వివరాల ప్ర కారం పిల్లలు పాఠశాలకు వెళ్లిన తర్వాత భార్యాభర్తల మధ్య వి వాదం ప్రారంభమైంది. మాటా మాటా పెరిగి వాగ్వాదం తీవ్రరూ పం దాల్చింది. ఈ క్రమంలో ఆగ్ర హానికి గురైన సతీష్, భార్య మ హబూబ్ బీ తలను బండకేసి బలంగా కొట్టినట్లు సమాచారం. తీ వ్ర గాయాలపాలైన ఆమె అక్కడి కక్కడే ప్రాణాలు కోల్పోయింది.

కుటుంబ భారమంతా ఆమెపైనే

మహబూబ్ బీకి సుమారు 15 ఏ ళ్ల క్రితం గతంలో హోంగార్డుగా ప నిచేసిన సతీష్‌తో వివాహమైంది. అయితే కొన్నేళ్ల క్రితం సతీష్ విధుల నుంచి తొలగింపునకు గురయ్యాడు. అప్పటి నుంచి కు టుంబ పోషణ బాధ్యతలను మహబూబ్ బీనే నిర్వహిస్తున్న ట్లు తెలిసింది. వీరికి ఇద్దరు కు మార్తెలు, ఒక కుమారుడు ఉన్నా రు.

ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసు అధికారులు

సమాచారం అందుకున్న డీఎస్పీ శివరామిరెడ్డి, సీఐ ఆదిరెడ్డి, రూ రల్ ఎస్సై శివప్రసాద్, వన్‌టౌ న్ ఎస్సై నాంపల్లి వెంకట్ నారాయ ణ ఘటనా స్థలాన్ని పరిశీలిం చా రు. నిందితుడు సతీష్‌ను అదు పులోకి తీసుకుని విచారిస్తున్న ట్లు డీఎస్పీ శివరామి రెడ్డి వెల్ల డించారు. పోలీసులు కేసు దర్యా ప్తు కొనసాగిస్తున్నారు. ముగ్గురు పిల్లలకు తల్లిని దూరం చేసిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదా న్ని నింపింది.

ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ఉచిత నేత్ర వైద్య శిబిరనికి విశేష స్పందన విజయవంతం: అంజన్ గౌడ్



ప్రజా దీవెన కోదాడ: ఉచిత నేత్ర వైద్య శిబిరాలను పేద మధ్యతరగతి ముఖ్యంగా నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ మున్సిపల్ 30 వార్డువ కౌన్సిలర్ కారంగుల ఉమా అంజన్ గౌడ్, సూర్యాపేట జిల్లా మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంజన్ గౌడ్ లు పిలుపునిచ్చారు కోదాడ శాసనసభ్యురాలు ఎన్.పద్మావతి రెడ్డ పూర్తి సహాయ సహకారాలతో మంగళవారం 30 వ వార్డు కౌన్సిలర్ కారింగుల ఉమ అంజన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరని. శంకర కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరంలో మొత్తం 200 మంది పాల్గొని నేత్ర వైద్య పరీక్షలు చేయించుకున్నారని .వైద్య పరీక్షల అనంతరం 35 మందికి కంటి శస్త్రచికిత్స అవసరమని గుర్తించిన వైద్యులు,వారిని చికిత్సల నిమిత్తం హైదరాబాదుకు వారి సొంత ఖర్చులతో తీసుకువెళ్లి కంటి ఆపరేషన్ చేసి సురక్షితంగా ఇంటికి పంపిస్తారని తెలిపారు .పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమం పలువురికి ఉపయోగపడుతుందని.కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని శంకర్ కంటి హాస్పిటల్ వైద్యులు సూచించారు. సామాజిక బాధ్యతతో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ముందుకొచ్చిన కౌన్సిలర్ కారింగుల ఉమా అంజన్ గౌడ్ కృషిని పలువురు అభినందించారు.ఇటువంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగాలని స్థానికులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చలిగంటి ప్రసాద్,పంది తిరపయ్య ఎన్సిహెచ్ రాము,రాపోలు శ్రీనివాస్, సిరికొండ శ్రీనివాస్,వంగవీటి శేఖర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మిట్టకోలు కమలాకర్,చలిగంటి రంగా, తంగెళ్ళపల్లి లక్ష్మణ్, మల్లయ్య, స్టాలిన్,నర్సి, శివ, శేషు,నజీర్, రవి తదితరులు పాల్గొన్నారు

ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



శాలిగౌరారం : ఉపాధి హామీ పనులు అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని డి ఆర్ డి ఓ అడిషనల్ పీడీ గంజి హరీష్ కుమార్ అన్నారు. శాలిగౌరారం మండ లంలోని తిరుమలరాయి నిగూడెం లో జరుగుతున్న గ్రామీణ ఉపాధి హామీ పనులను గంజి హరీష్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తిరుమలరాయిగూడెం పని ప్రదేశానికి చేరుకుని కూలీలతో మాట్లాడారు. రోజూ చేయాల్సిన పని, పని చేసే విధానం గురించి వారికి వివరించారు. అనంతరం సిబ్బందితో మండలంలోని పనులు, జలసిరి పనుల పురోగతి, అంచనాలపై సమీక్ష చేశారు. పని కోరిన ప్రతి కూలీకి పని కల్పించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన ఉపాధి హామీ ఏ పీ ఓ జంగమ్మ, ఇంచార్జ్ ఈసి నాగారం నరేష్, తదితరులు ఉన్నారు.





ఇంతవరకు ఆచూకీ లేదు

ఫోన్ లో కుటుంబ సభ్యులను పరమర్శించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ..

మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఫోన్ లో పరామర్శ..



కనగల్: మండలంలోని శాబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన.. కోయ యాదిగిరి రెడ్డి రూప దంపతులకు ఏకైక కుమార్తె శ్రీజ.. అమెరికా బోస్టన్ యూనివర్సిటీలో చదువుకుంటుంది... ఈనెల 2వ తేదీన బర్త్డే ఏర్పాట్లు చేసుకుంటూ .. తను ఒక్కతే బయటికి వెళ్ళింది..ఎంతకు తిరిగి రాకపోయేసరికి ఆమె మిత్రులు ఎంత వెతికినా ఆచూకీలభ్యం కాలేదు... పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇంతవరకు ఆచూకీ కనుగొనలేకపోయారు. దాంతో తీవ్ర ఆందోళనలో కన్నీరు మున్నీరవుతున్న.. కుటుంబ సభ్యులను నేడు నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి శాబ్దుల్లాపురం గ్రామంలో పరామర్శించారు... తమను ఏ నాయకుడు పట్టించుకోవట్లేదని.. తీవ్ర ఆవేదన వ్యక్తం చేయడంతో..

అక్కడినుండి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో మాట్లాడి ఆ కుటుంబానికి సాయం చేయాల్సిందిగా అర్థించారు... కేటీఆర్ వెంటనే స్పందించి..కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ.. భయపడకండి ధైర్యంగా ఉండండి ఏమీ కాదు మీ అమ్మాయి తిరిగి వస్తుంది... వివరాలు ఇవ్వండి. నాకు అక్కడ తెలిసిన వారితో మాట్లాడతాను... అని వారికి భరోసా కల్పించి.. అన్ని విధాలుగా కుటుంబానికి సహకరిస్తామని...కంచర్ల దగ్గర తనకు వివరాలు వెంటనే తీసుకొని తెలుసుకుంటానని అన్నారు.. మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి గారు కూడా ఫోన్లో కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు... కంచర్ల మాట్లాడు తూ.. యాదగిరి రెడ్డి దంపతుల ఏకైక కుమార్తె.. ఆచూకీలభ్యంగాక వారు పడుతున్న ఆవేదన తనకు బాధకలిగించిందని.. విషయం చెప్పగానే కేటీఆర్ స్పందించి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించి తన మిత్రుల ద్వారా వారికి సహకార అందిస్తానని తెలియజేయడం ఆ కుటుంబానికి ఊరట కలిగించిందని అన్నారు. తాము ఆ కుటుంబానికి అండగా ఉంటామని కంచర్ల తెలియ చేశారు.. నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఎంపీపీ కరీం పాషా కాంచనపల్లి రవీందర్ రావు,కనగల్ పార్టీ అధ్యక్షులు అయితగొని యాదయ్య, రావుల శ్రీనివాసరెడ్డి,దండెంపల్లి సత్తయ్య,సుంకిరెడ్డి వెంకటరెడ్డి,కడారి కృష్ణయ్య,కోట్ల జయపాల్ రెడ్డి.. సిరిగిరి సురేష్ రెడ్డి తదితరులు వెంట ఉన్నారు.

కోదాడలో ప్రాంతీయ పశువైద్యశాల నూతన భవనం కోసం కృషి : చైర్ పర్సన్



ప్రజా దీవెన కోదాడ: కోదాడ పట్టణంలో కోటి యాభై లక్షల రూపాయల నిధులతో నూతన ప్రాంతీయ పశు వైద్యశాల భవనం కోసం కృషి చేస్తామని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ బర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, స్థానిక వార్డు కౌన్సిలర్ కారంగుల ఉమా అంజన్ గౌడ్ అన్నారు మంగళవారం పట్టణం ప్రాంతీయ పశు వైద్యశాల లో పశువైద్యశిబిరాన్ని ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పశు వైద్య పశుసంవర్ధక అధికారి డాక్టర్ శ్రీనివాసరావు, చైర్ పర్సన్, స్థానిక వార్డు కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు అనంతరం నిర్వహించిన రైతు అవగాహన సమావేశంలో పాల్గొని చైర్ పర్సన్ కుసుమ మాట్లాడుతూ కోదాడ పశువైద్యశాల ప్రజాదరణ పొందుతూ వైద్యంతో పాటు సామాజిక సేవాదృక్పథంతో అందరి మన్ననలు పొందుతుందని తెలిపారు, నోరు లేని ముగజీవాల మనసెరిగి వినూత్నవైద్యసేవలతో పశు పోషకుల హృదయాల్లో చెరగని సంపాదించుకున్న స్థానిక అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య సేవలను అభినందించారు. పశువైద్యశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని స్థానిక శాసన సభ్యులు మరియు జిల్లా మంత్రివర్యుల సహకారంతో ఒక కోటి యాభై లక్షల నిధులతో ల్యాబ్, ఎక్స్ రే స్కానింగ్ ఆపరేషన్ థియేటర్లు రైతు విడిది హాల్స్ తో సువిశాల పశువైద్యశాలను నిర్మించడానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. అలాగే స్థానిక వార్డు కౌన్సిలర్ మరియు మాజీ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జిల్లా మీడియాఉమాఅంజన్ గౌడ్ మాట్లాడుతూ , తాను మీడియా వింగ్ లోనే ఉన్నందున ప్రతిరోజు పశు వైద్యశాల సేవలను జంతువులకు పక్షులకు నిర్వహిస్తున్న చికిత్సలు పరిశీలిస్తున్నానని,అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య కోదాడ కి వచ్చాక ప్రాంతీయ పశువైద్యశాల రూపు రేఖలే మారిపోయాయని, తెలిపారు అందుబాటులోవున్న సకల శస్త్ర చికిత్సలు జంతువులకు కోదాడ లో అందుబాటులోకి తేవడం అందులోనూ లక్షల విలువైన ఆపరేషన్స్ జంతువులకు ఉచితంగా అందించడం తో పక్క జిల్లాలు పక్క రాష్ట్రంతో పాటు సకల కార్పొరేట్ పశువైద్యశాలలు అందుబాటులో ఉన్న హైదరాబాద్ నుండి సైతం పెంపుడు జంతువులను కోదాడ తీసుకొని వచ్చి ఆపరేషన్స్ చేయించుకొని వెళ్లడం ఒక అద్భుతమని పశువైద్యశాల అమూల్యమైన సేవల ద్వారా ప్రతిరోజూ కోదాడ పట్టణం ప్రాధాన్యత మరింతగా నలుదిశలా వ్యాపిస్తుందని అన్నారు అనంతరం పశువైద్యశాలలో పెంచుతున్న పశుగ్రాస ప్రదర్శన క్షేత్రంలో పెరుగుతున్న అరుదైన హెడ్జ్ లుసర్న్ గడ్డిని , దాని విత్తనాలను పరిశీలించారు అనంతరం డాక్టర్ పెంటయ్య మాట్లాడుతూ మంగళవారం నిర్వహించిన పశు వైద్య శిబిరంలో 62 గేదెలు ఆవులు, 138 గొర్రెలు మేకలు, 140 కుక్కలు కోళ్లు పిల్లలకు పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య, చిలుకూరు కోదాడ మండల పశు వైద్యాధికారులు డా కొండేటి వీరారెడ్డి, డా విజయ మధు, డా సిరిపురపు సురేంద్ర , సిబ్బంది కొండా సాయికృష్ణ, చంద్రకళ , బానోతు కరుణ్,వేనేపల్లి రవీందర్ రావు, కంపాటి సాగర్, షేక్ నజీర్ పాల్గొన్నారు.

ధాన్యం (ఐకెపి)కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

ధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభంగాక ఆందోళన చెందుతున్న రైతులు

తాటికొండ సీతయ్య, మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు



ప్రజా దీవెన, తుంగతుర్తి : తుంగతుర్తి మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ ధాన్యాన్ని పోసి దాదాపు 15 రోజులుగా పడిగాపులు కాస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాలు ప్రారంభించ లేదని మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మూడేండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వలన మోసపోయిన రైతులు, ప్రభుత్వం ధాన్యం కొంటదా, కొనదా అని అనుమాన పడుతున్నారు అని అన్నారు ఒకపక్క అకాల వర్షాలు మరోపక్క ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆందోళన రైతులను పట్టిపీడిస్తుందని ఇది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వాళ్ళని రైతులు ఇలాంటి దుస్థితి ఎదుర్కొంటున్నారని సీతయ్య విమర్శించారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే కేంద్రాలను ప్రారంభించి, కొనుగోళ్లు చేయాలని డిమాండ్ చేశారు యాసంగి వరి పంట వేయొద్దని చెపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు, రైతాంగానికి ప్రత్యామ్నాయం చూపాలని చెరువులు నిండని ప్రాంతాలను, నిండిన ప్రాంతాలను వేరు వేరుగా చూడాలనినీళ్లున్న ప్రాంతానికి ఎన్ని గంటలు కరెంటు సప్లై ఇస్తారో స్పష్టంగా చెప్పాలి అని అన్నారు రైతు కనీసం తన కుటుంబ అవసరాల నిమిత్తమైన తిండి గింజలు పండించుకోవాల్సి ఉందని అందువల్ల విద్యుత్ సరఫరా ఎంతసేపు ఉంటుందో వ్యవసాయ అధికారులు స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ అధికారులు అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు పట్టించుకోని ఎడల ఇప్పటికే ఇబ్బందుల్లో ఉన్న రైతాంగం, మరింత అప్పుల్లో కూరుకుపోయే ప్రమాదం ఉందని అన్నారు ప్రభుత్వం రైతాంగ అనుకూల వ్యవసాయ విధానాన్ని ప్రాంతాల వారీగా ప్రకటించాల్సి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు గౌడ్, మట్టిపెల్లి వెంకట్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన సదస్సు



ప్రజా దీవెన, కోదాడ : మండల పరిధిలోని గుడిబండ గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం ఎస్‌బీఐ (SBI) బ్యాంక్ మరియు గుడిబండ యూనియన్ బ్యాంక్ మేనేజర్ వారి సిబ్బంది సహకారంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం జేజేబీవై (PMJJBY) బీమా పథకంపై గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు అలాగే గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య మాట్లాడుతూ పేద మరియు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం జేజేబీవై బీమా పథకాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనుకోని ప్రమాదాలు లేదా ఆకస్మిక మరణాలు సంభవించినప్పుడు బాధిత కుటుంబానికి ఈ బీమా పథకం ఆర్థికంగా అండగా నిలుస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ బ్యాంకుల ద్వారా ఈ పథకంలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ మందుల నాగయ్య గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులు బ్యాంకు సిబ్బంది గ్రామ ప్రజలు తత్తర్లు పాల్గొన్నారు.

బామ్మర్దుల దాడితో వ్యక్తి మృతి...

తక్కళ్లపహాడ్‌లో విషాదం..



శాలిగౌరారం : నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం తక్కెళ్లపహాడ్ గ్రామానికి చెందిన వేల్పుల సైదులు (33) బతుకుదెరువు కోసం హైదరాబాద్ లో ఉంటున్నారని అతని కుటుంబ సభ్యులు తెలిపారు.భార్య, భర్తల మధ్య వివాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఆయనపై బామ్మర్దులు గత వారం రోజుల కిందట హైదరాబాద్ లో విచక్షణారహితంగా దాడి చేసి చిత్రహింసలకు గురిచేసి ప్రాణాపాయ స్థితిలో ప్రైవేట్ ఆస్పత్రిలో వదిలేసి వెళ్లారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. వారం రోజులుగా చికిత్స పొందుతూ ఆయన మంగళవారం మృతి చెందారన్నారు. ఈ ఘటనపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది .వేల్పుల సైదులు అకాల మరణం పట్ల గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. సైదులు భౌతిక ఖాయం పై తక్కళ్లపహాడ్ గ్రామ సర్పంచ్ కట్టగూరి సురేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింత ధనుంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు చెరకు జానయ్య, మాజీ ఎంపీటీసి తీరుపారి మల్లేష్,వార్డు సభ్యులు తదితరులు పుష్ప గుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు.

జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా తిరుమల ప్రగడ అనురాధ కిషన్‌రావు

మహిళా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తా : అనురాధ కిషన్ రావు



ప్రజా దీవెన, తుంగతుర్తి: సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా తుంగతుర్తి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు నియమితులయ్యారు, ఈ మేరకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ నియామక ఉత్తర్వులు జారీ చేశారు, ఈ సందర్భంగా మంగళవారం విలేకరులతో అనురాధ కిషన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ తనకు పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు, జిల్లాలో మహిళా కాంగ్రెస్ను మరింత బలోపేతం చేయడంతో పాటు మహిళలను రాజకీయ చైతన్యవంతులుగా చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, తుంగతుర్తి ఎమ్మెల్యే అందుల సామేలుకు అలాగే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి నరసయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలిగా మూడోసారి ఎన్నిక కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు గతంలో తుంగతుర్తి మండల పరిషత్ అధ్యక్షురాలుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆమె తీసిన కృషి ఫలితంగా అంచెలంచెలుగా ఎదిగి పార్టీ అధిష్టానం ఎప్పుడు ఉంది మూడోసారి సైతం మహిళా కాంగ్రెస్ అధ్యక్ష పదవి దక్కించుకోవడం కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సంతోషాన్ని ఇచ్చింది సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తూ అన్ని నియోజకవర్గాల్లో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు జిల్లా మంత్రి తోపాటు పర్యటిస్తూ మహిళా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తున్న తీర్పు స్పందించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి మళ్ళీ అనురాధకే ఇవ్వడం గమనార్హం,

భైంసాలో ఏసీబీ వల

రూ.50 వేల లంచం తీసుకుంటూ మున్సిపల్ కమిషనర్ ఇన్ ఛార్జ్ అరెస్ట్, పెండింగ్ బిల్లుల చెక్కు విడుదలకు లంచం డిమాండ్



ప్రజా దీవెన, నిర్మల్: ప్రభుత్వ కా ర్యాలయాల్లో లంచాల వ్యవహా రానికి మరో అధికారి చిక్కారు. నిర్మల్ జిల్లా భైంసా మున్సిపాలి టీలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇం జినీర్‌తో పాటు ఇన్‌ఛార్జ్ ము న్సి పల్ కమిషనర్‌గా విధులు నిర్వ హిస్తున్న జాధవ్ సంతోష్‌ను ఆది లాబాద్ రేంజ్ ఏసీబీ అధికారు లు రూ. 50 వేల లంచం తీసుకుం టుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టు కున్నారు. ఏసీబీ వివరాల ప్రకారం.. భైంసా మున్సిపాలిటీలో ఓ కాంట్రాక్టర్ చేపట్టిన సివిల్ పనులకు సంబం ధించి రూ. 2,63,128 బిల్లు పెం డింగ్‌లో ఉంది. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును విడు దల చేసేందుకు జాధవ్ సంతోష్ రూ. 50 వేల లంచం డిమాండ్ చే శారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, అ ధికారులు పక్కా ప్రణాళికతో వల పన్నారు. ఈ క్రమంలో మంగ ళ వారం లంచం సొమ్ము తీసుకుం టుండగా అధికారిని పట్టుకున్నా రు.

గతంలోనూ రూ.10 వేల వసూ లు

ఇదే పనులకు సంబంధించి గత అక్టోబర్ 26న కూడా సదరు అధి కారి రూ. 10 వేల లంచం తీసు కుని రూ. 6.40 లక్షల విలువైన చెక్కును విడుదల చేసినట్లు ఏసీ బీ వెల్లడించింది. తాజాగా మిగిలి న రూ. 2,63,128 చెల్లింపునకు మరో రూ. 50 వేలు డిమాండ్ చే సి స్వీకరించినట్లు పేర్కొంది. లంచంగా తీసుకున్న రూ. 50వేల నగదును అధికారి కారులోని డా ష్‌బోర్డ్ వద్ద ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. డాష్ బోర్డ్ ఉపరితలంపై నిర్వహించిన రసాయన పరీక్షల్లో లంచం తీసు కున్న ఆనవాళ్లు నిర్ధారణ అయి నట్లు అధికారులు తెలిపారు. అధికార హోదాను దుర్వినియో గం చేసి అక్రమంగా లబ్ధి పొందేం దుకు విధులను దురుద్దేశంతో ని ర్వహించినట్లు ఏసీబీ పేర్కొంది. నిందితుడిని అరెస్టు చేసి కరీంన గర్‌లోని ఎస్‌పీఈ, ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచి జ్యుడీషియల్ రి మాండ్‌కు తరలించనున్నట్లు వె ల్లడించింది.ప్రస్తుతం ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగుతోం ది. ఫిర్యాదుదారుడి భద్రత దృ ష్ట్యా ఆయన వివరాలను ఏసీబీ అధికారులు గోప్యంగా ఉంచారు.

లంచం అడిగితే 1064కు ఫోన్ చేయండి

ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు భయపడకుండా తెలంగాణ ఏసీ బీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫి ర్యాదు చేయాలని అధికారులు సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతా మని స్పష్టం చేశారు.వాట్సాప్: 9440446106,ఫేస్‌బుక్: Telangana ACB, ఎక్స్ @Telang ana ACB లతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన బహిరం గ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన ఏసీ బీ క్యూఆర్ కోడ్ ద్వారా కూడా ఫి ర్యాదు చేయవచ్చని అధికారులు తెలిపారు.

ప్రజాకవి అందెశ్రీ సాహిత్యం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక : మంత్రి అడ్లూరి

హైదరాబాద్ నవంబర్ 10 : తెలంగాణ మట్టి వాసనను, పల్లె ప్రజల జీవన పోరాటాలను, సామాన్యుల ఆకాంక్షలను తన అక్షరాల్లో ప్రతిబింబించిన ప్రజాకవి డా. అందెశ్రీ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కొనియాడారు. అందెశ్రీ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించిన మంత్రి, తెలంగాణ భాష, సంస్కృతి, అస్తిత్వం, ఆత్మగౌరవాన్ని తన సాహిత్యం ద్వారా ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత కవి అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన 'జయ జయహే తెలంగాణ' గీతం కోట్లాది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ప్రజల బాధలను, పల్లె జీవితపు వాస్తవాలను కవిత్వంగా మలిచిన అందెశ్రీ సాహిత్యం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. కవులు భౌతికంగా దూరమైనా, వారి సృజన ప్రజల హృదయాల్లో చిరంజీవులుగా నిలుపుతుందని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ నేల ఉన్నంతకాలం అందెశ్రీ అక్షరాలు, ఆయన గీతం ప్రజల గొంతుకలో సజీవంగా ఉంటాయని అన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజా దీవెన చిట్యాల: చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన పాకాల రాములమ్మ , బోయ సతెమ్మ , శ్యాం సుందర్ రెడ్డి , మర్రి మాధవి లకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తెలం గా ణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మంగళ వారం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి " మాట్లాడుతూ జవీ రిలీఫ్ ఫండ్ స్కీం పెద ప్రజలకు వరమని తెలిపారు. ఈ పథకం ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన వివరించారు. తెలంగాణ ప్రభుత్వం సీఎం ఆర్ ఎఫ్ పథకాన్ని చాలా అద్భుతంగా అమలు చేస్తోందని ఆయన చెప్పారు.

యువ క్రీడాకారునికి గుత్తా అమి త్ రెడ్డి ఆర్థిక ప్రోత్సాహం

ప్రజా దీవెన, నల్లగొండ: క్రీడా రంగంలో నల్గొండ ఖ్యాతిని జాతీయ స్థాయికి తీసుకెళ్తున్న యువ హాకీ క్రీడాకారుడు రావుల గణేష్‌కు ప్రోత్సాహం లభించింది. తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ హాకీ జట్టుకు ఎంపికైన ఏకైక క్రీడాకారుడిగా గుర్తింపు పొందిన గణేష్‌ను ప్రోత్సహిస్తూ గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. జాతీయ స్థాయిలో ప్రతిభను నిరూపించుకునేందుకు సిద్ధమవుతున్న గణేష్‌కు హాకీ బ్యాట్ కొనుగోలు కోసం రూ. 12 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా క్రీడా రంగ అభివృద్ధికి తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గణేష్‌కు పలువురు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి నల్గొండతో పాటు తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ అల్లి సుభాష్, నల్గొండ జిల్లా హాకీ కోచ్ అబు అలీ, పీఏ రాంప్రసాద్, మాదగోని కృష్ణ, మాగంటి రాఘవరావు, జక్కుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



విశాఖ సదస్సులో భారీగా పెట్టుబడులు

మరో 10 లక్షల కోట్లు, 10.77 లక్షల ఉద్యోగాలకు చాన్స్: సీఎం

ఈ రెండున్నరేళ్లలో రాష్ట్రానికి 31 లక్షల కోట్ల పెట్టుబడులు

పెట్టుబడుల గ్రౌండింగ్‌పైనే దృష్టి పెట్టాం.. ఫిబ్రవరి 3న క్వాంటమ్ కంప్యూటర్ ప్రారంభం

ప్రధాని టైమివ్వగానే ముహూర్తం ఖరారు.. ధరల భారం ప్రజలపై పడకూడదు

ఇక ప్రతి క్యాబినెట్‌లో వీటిపై చర్చ.. కూటమిపై ప్రజల్లో సానుకూలత

'స్థానిక' గెలుపును తలకెక్కించుకోవద్దు.. జనవరిలో సహకార ఎన్నికలకు వెళ్దాం

మంత్రివర్గ సహచరులకు చంద్రబాబు ఉద్బోధ



అమరావతి : విశాఖలో గురు, శుక్రవారాల్లో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సులో మరో రూ.10,50,970 కోట్ల పెట్టుబడులు రానున్నా యని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. వీటి ద్వారా సుమారు 10,77,000 ఉద్యోగాల కల్పనకు అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. దీనితో కలిపి ఇప్పటి వరకు రాష్ట్రానికి రూ.31 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు అవుతుందని, సుమారు 25 లక్షల ఉద్యోగాలు రానున్నాయని అన్నారు. మంగళవారం రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో అజెండా అంశాలపై చర్చ అనంతరం స్థానిక ఎన్నికల్లో విజయాలు, ధరల నియంత్రణ తదితర అంశాలపై మంత్రివర్గ సహచరులతో ఆయన చర్చించారు. కేవలం రెండున్నరేళ్లలో ఈ స్థాయిలో పెట్టుబడులు రావడం కూటమి ప్రభుత్వ కృషికి అద్దం పడుతోందన్నారు. వచ్చిన పెట్టుబడులన్నీ గ్రౌండయ్యేలా చూడడంపైనే దృష్టి కేంద్రీకరించామని చెప్పారు. పెట్టుబడులు పెట్టేవారికి భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా ఎస్క్రో అకౌంట్ తీసుకొచ్చిన ఘనత మన రాష్ట్రానికే దక్కుతుందన్నారు. అమరావతిలో దేశంలోనే తొలి క్యాంటమ్ కంప్యూటర్‌ను ఫిబ్రవరి 3న ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీని ఆహ్వానించాలని భావిస్తున్నామని.. ఆయన సమయం కోరామని.. టైం కేటాయించిన వెంటనే క్వాంటం కంప్యూటర్ ప్రారంభోత్సవ ముహూర్తాన్ని అధికారికంగా ఖరారు చేస్తామని వెల్లడించారు.

ధరల నియంత్రణపై దృష్టి పెట్టండి

నిత్యావసర ధరల పెరుగుదలపై మంత్రులందరూ దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ధరల పెరుగుదల భారం ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలపై పడకూడదని స్పష్టం చేశారు. అవసరమైతే రైతు బజార్లలో నిత్యావసరాలను అందుబాటులో ఉంచాలని, ఇప్పటికే బియ్యాన్ని అందుబాటు ధరలో ఉంచామని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల్లో రైతు బజార్లలో అందుబాటు ధరలో బియ్యాన్ని విక్రయించేది ఏపీ ఒక్కటేనన్నారు.

భీమిలిలో గ్రీన్ డేటా సెంటర్

అమరావతి : రాష్ట్రంలో నూతన పారిశ్రామిక విధానాలు, భారీ పెట్టుబడులకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. కొత్తగా ఆంధ్రప్రదేశ్ యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ పాలసీ (2026-31), ఆంధ్రప్రదేశ్ రోబోటిక్స్, ఫిజికల్ ఏఐ పాలసీ (2026-36)లను.. ఆంధ్రప్రదేశ్ సెమీకండక్టర్, డిస్‌ప్లే ఫ్యాబ్ పాలసీ4.0(2024-29) ముసాయిదా సవరణలను ఆమోదించింది. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం జరిగింది. పలు కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ క్లౌడ్‌హబ్ పాలసీ 2018-2020 కింద అదానీ గ్రూప్ సమర్పించిన ప్రతిపాదనపై సమగ్ర పరిశీలన చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖ జిల్లా భీమునిపట్నం నియోజకవర్గంలోని అమనం గ్రామంలో రూ.31,387 కోట్ల పెట్టుబడితో వెయ్యి ఉద్యోగాల సామర్థ్యం తో 512 మెగావాట్ల గ్రీన్ ఇంటిగ్రేటెడ్ ఏఐ డేటా సెంటర్ ఫెసిలిటీ ఏర్పాటుకు ఏఎం ఇంటెలిజెన్స్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు అనుమతి మంజూరు చేసింది. ఈ సంస్థకు ప్రోత్సాహకాలివ్వడానికి ఆమోదం తెలిపింది. తిరుపతి జిల్లా నాయుడుపేటలో ఐరన్ ఫాస్ఫేట్ ప్రికర్సర్, లిథియం ఐరన్ ఫాస్ఫేట్, క్యాథోడ్ యాక్టివ్ మెటీరియల్ తయారీ కోసం రూ.4వేల కోట్ల పెట్టుబడితో 700 మందికి ఉద్యోగాలిచ్చేలా ఇంటిగ్రేటెడ్ మాన్యుఫాక్చరింగ్ కాంప్లెక్స్‌ను ఏర్పాటుచేసే 'కార్బన్ కాస్మో అడ్వాన్స్‌డ్ మెటీరియల్ ప్రైవేట్ లిమిటెడ్' ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రూ.570 కోట్ల పెట్టుబడి, 2,565 మందికి ఉపాధి కల్పనతో హైపర్‌స్కిల్, ఏఐ డేలా సెంటర్ల కోసం కీలకమైన మాడ్యులర్ విడిభాగాలను తయారు చేసేందుకు 'ఈప్యాక్ డేటా సెంటర్ సొల్యూషన్స్' సంస్థకు అనుమతి ఇచ్చింది.

జీఎస్ఐలో మూడు అత్యాధునిక వసతులు ప్రారంభం

అంతర్జాతీయ వసతి గృహం, జియోఫిజికల్ ల్యాబ్, డిజిటల్ స్టూడియో అందుబాటులోకి .. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 10 : దేశంలో ఖనిజ అన్వేషణను వేగవంతం చేయడంతో పాటు ఖనిజ భద్రతను బలోపేతం చేయడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ బండ్లగూడ--నాగోల్‌లోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా శిక్షణ సంస్థ (జీఎస్ఐటీఐ)లో మంగళవారం మూడు ప్రధాన మౌలిక సదుపాయాలను ఆయన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి ప్రారంభించారు. అంతర్జాతీయ శిక్షణార్థుల కోసం నిర్మించిన నలంద, తక్షశిల అంతర్జాతీయ వసతి గృహాలు, అధునాతన జియోఫిజికల్ డేటా ప్రాసెసింగ్ ప్రయోగశాల, డిజిటల్ స్టూడియోలను అందుబాటులోకి తీసుకొచ్చారు. అనంతరం నూతన సదుపాయాలను పరిశీలించి వాటి పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి చెందిన దేశంగా భారత్ ఎదగడంలో ఖనిజ, మైనింగ్ రంగం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. 176 ఏళ్ల చరిత్ర కలిగిన జీఎస్ఐ దేశవ్యాప్తంగా భూగర్భ సర్వేలు, ఖనిజ నిక్షేపాల గుర్తింపులో విశేష సేవలందించిందని కొనియాడారు. జాతీయ కీలక ఖనిజ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా కీలక ఖనిజాలు, అరుదైన మూలకాల అన్వేషణను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఖనిజాల కోసం ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించి, దేశీయ వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

ఖనిజ నిక్షేపాలు ఉండే అవకాశమున్న ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అన్వేషణ చేపట్టాలని, గుర్తించిన ఖనిజ బ్లాకులను సకాలంలో వేలానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలతో భాగస్వామ్యాన్ని పెంచుకోవాలన్నారు. భూగర్భ సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. దేశ విద్యుత్ అవసరాలను తీర్చడంలో బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ కీలకమని, తగినంత బొగ్గు ఉత్పత్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు శాస్త్రీయ పరిశోధనలు, సాంకేతిక అభివృద్ధి ఎంతో అవసరమన్నారు. సెమీకండక్టర్ పరిశ్రమలు, ఆధునిక సాంకేతిక రంగాల అభివృద్ధికి ఖనిజ వనరుల అన్వేషణ కీలకమని పేర్కొన్నారు. జీఎస్ఐటీఐ అందిస్తున్న శిక్షణ, పరిశోధనా సేవలను అభినందించారు. శాస్త్రవేత్తలు, పరిశోధకులు తమ పరిశోధనలను విస్తృతం చేసి దేశాభివృద్ధికి దోహదపడాలని కోరారు.

కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సత్వరమే అందుబాటులోకి

నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



ప్రజా దీవెన, హాలియా: హాలియా లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మిగిలిపోయిన పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిని త్వరగా ప్రారంభించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. మంగళవారం ఆయన అనుముల మండలం ,హాలియా లో నూతనంగా నిర్మించిన 30పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ అనితారాణిని ఆసుపత్రి ప్రారంభానికి సంబంధించిన పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన పరికరాలు, ఫర్నిచర్‌ను త్వరగా సమకూర్చుకొని ప్రారంభించాలని సూచించారు. అవసరమైన పరికరాలు వచ్చిన వెంటనే ఓపీ సేవలు ప్రారంభిస్తామని సూపరింటెండెంట్ కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ ఆసుపత్రిలోని ఓపీ విభాగం, గైనిక్ రూమ్, పీరియాడిక్ వార్డు, లేబర్ రూమ్, జనరల్ వార్డు, ఫార్మసీ, డిస్పెన్సరీ, ల్యాబ్, ఓపీ బ్లాక్, . ఎముకలసర్జరీ, ఆపరేషన్ థియేటర్లను పరిశీలించారు. ప్రతి విభాగంలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ఆసుపత్రి పరిసరాలు, వార్డులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఆసుపత్రిలో ఎక్కడా ఉపయోగించిన నీడిల్స్, సిరంజిలు, కాటన్ తదితర వైద్య వ్యర్థాలు కనిపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి వార్డును ప్రతిరోజూ శుభ్రం చేస్తూ నీట్‌గా ఉంచాలని స్పష్టం చేశారు. అన్ని వార్డులకు స్పష్టంగా కనిపించేలా నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. అగ్నిప్రమాద నివారణకు సంబంధించిన ఏర్పాట్లను తప్పనిసరిగా తనిఖీ చేయాలని, ఫైర్ సిబ్బందిని పిలిపించి అగ్నిమాపక పరికరాల పనితీరు, వాటి గడువు తేదీలను పరిశీలించాలని ఆదేశించారు. . అదేవిధంగా టాయిలెట్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, ఎక్కడా నీటి లీకేజీలు లేకుండా చూడాలని, రోగులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఎమర్జెన్సీ వార్డును పరిశీలించి అత్యవసర వైద్య సేవలకు అవసరమైన అన్ని పరికరాలు, సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో తన భర్తతో కలిసి కూర్చున్న గర్భిణీ మహిళను కలెక్టర్ పలకరించారు. ఎక్కడి నుంచి వచ్చారని, ఆసుపత్రిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, వైద్యులు సక్రమంగా వైద్యం అందిస్తున్నారా, అవసరమైన మందులు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అందుకు ఆ మహిళ స్పందిస్తూ వైద్యులు బాగా చూసుకుంటున్నారని, ఎంతో శ్రద్ధ తీసుకుంటున్నారని కలెక్టర్‌కు తెలిపారు. డి సి హెచ్ భాను ప్రసాద్ ,, మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ,ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అనితారాణి , డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ స్వాతి ,డాక్టర్ నవీన్, రజినీకాంత్ లు ఉన్నారు .



రేపటి నుంచి మండలాల వారీగా చేయూత పెన్షన్ల పంపిణీ

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



ప్రజా దీవెన, నల్లగొండ: ఈనెల 12 నుండి 18 వరకు మండలాల వారీగా చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వివిధ అంశాల పై సంబంధిత జిల్లా అధికారులు , మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెన్షన్ల పంపిణీలో సంబంధిత ఎమ్మెల్సీలు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, పండగ వాతావరణం లో పెన్షన్లు పంపిణీ చేయాలని, ముందుగా ప్రజాప్రతినిధుల సమ్మతితో పెన్షన్ పంపిణీ చేసే తేదీలను ఖరారు చేయాలని, ఎట్టి పరిస్థితులలో అనర్హులకు పెన్షన్లు ఇవ్వరాదని, ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి పెన్షన్ ఇవ్వాలని,ఏదైనా దరఖాస్తు తిరస్కరిస్తే సరైన కారణాలతో గ్రామపంచాయతీ కార్యదర్శికి తెలియజేయాలని చెప్పారు. వి బి జి రామ్ జి కింద పనులు ప్రారంభించని గ్రామపంచాయతీ ఉండకూడదని, అందువలన తక్షణమే అన్ని గ్రామపంచాయతీలలో పనులు ప్రారంభించాలని, లేబర్ టర్న్ అవుట్ పెంచాలని, మంజూరైన పనులన్నీ గ్రౌండ్ కావాలని, ఫీడర్ ఛానల్ లలో పిచ్చి మొక్కల తొలగింపు, పూడికతీత, చెట్ల తొలగింపు చేపట్టాలని, ఇందుకు సంబంధించి ఇరిగేషన్ శాఖ సహాయ ఇంజనీర్లు వెంటనే అంచనాలు రూపొందించి వారంలోగా వాటిని ఎంపీడీవోలకు పంపించాలన్నారు. మ్యాజిక్ సోక్ పిట్లు, కమ్యూనిటీ సోక్ పిట్లు, బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్లు రూఫ్ టాప్ స్ట్రక్చర్లు,డ్రైనేజీ సోక్ పిట్లు అన్ని గ్రామాలలో ప్రారంభించాలని ,ముందుగా మోడల్ గ్రామాలలో సాచ్యురేషన్ పద్ధతిలో పూర్తి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఎల్ ని నో ను దృష్టిలో ఉంచుకొని పశువులకు ఇబ్బందులు కలగకుండా అన్ని గ్రామాలలో పశువుల తొట్టి లతోపాటు, నీటి కార్యం ఉన్నచోట పశుగ్రాసం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ బాధ్యత వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు తీసుకోవాలని, పశువులకు మేకలకు నీటి తొట్లుఉండేలా చూడాలని, ఎక్కడైనా పశువుల తొట్లకు మరమ్మతులు అవసరమైతే ఎంపీడీవోలు చేపట్టాలని, నెలాఖరులోపు పశువుల నీటి తొట్లు లేని చోట నీటి తొట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో 20 పాఠశాలల్లో ఇంకా టాయిలెట్స్ లేవని గుర్తించడం జరిగిందని, ఆ పాఠశాలలో వెంటనే టాయిలెట్ పనులు ప్రారంభించి వచ్చే వారంలోగా పూర్తి చేయాలని చెప్పారు . జిల్లా వ్యాప్తంగా 800 మంది విద్యార్థులు మధ్యలో బడి మానివేసినట్లు గుర్తించడం జరిగిందని, అందువలన తహసిల్దార్, ఎంఈఓ, అంగన్వాడి వర్కర్లు సంబంధిత విద్యార్థి ఇంటికి వెళ్లి తిరిగి పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్రావు, సంబంధిత అధికారులు హాజరయ్యారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా అవశ్యం

వ్యక్తిగత సమాచారమే లక్ష్యంగా ఆన్‌లైన్ మోసాలు

ప్రజలకు ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరిక



ప్రజా దీవెన, నల్లగొండ క్రైమ్: రోజురోజుకూ పెరుగుతున్న సై బ ర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల ప ట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. వ్యక్తి గత సమాచారం, బ్యాంకు ఖాతా ల వివరాలను కాపాడుకోవడమే సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండేందుకు తొలి రక్షణ అని స్ప ష్టం చేశారు. సైబర్ నేరాల నివా ర ణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు నల్గొండ జిల్లా పో లీస్ శాఖ రూపొందించిన అ వగాహన పోస్టర్లను బుధవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు ఎస్పీ జి. రమేష్, సైబర్ క్రైమ్స్ డీఎస్పీ టి. లక్ష్మీనారా యణతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ‘‘హ=ాుజుజు్ాఖ= ×ణజుచీ×్ -- మీ వ్యక్తిగత సమాచారాన్ని కాపాడుకోండి’’లిలి అనే నినాదంతో ప్రజలకు కీలక సందేశాన్ని అందించారు. బ్యాంకు అధికారులమని, కస్టమర్ కేర్ సిబ్బందిమని, ప్రభుత్వ అధికారులమని నమ్మిస్తూ ఫోన్ చేసే గుర్తుతెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా అడిగినా ఌూ, ొావీ ౯ా×చీ, జుఎ, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతాలకు సంబంధించిన రహస్య వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించకూడదని హెచ్చరించారు.

ఆగండి.. ఆలోచించండి.. ధృవీకరించుకోండి!

గుర్తుతెలియని నంబర్ల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, అనుమానాస్పద మెసేజ్‌లు, లింకులు, ఆన్‌లైన్ అభ్యర్థనల విషయంలో తొందరపడి స్పందించవద్దని ఎస్పీ సూచించారు. ఏదైనా అనుమానాస్పద సమాచారం అందితే లి’ఘుబంవ -- ఎ్షఅఅని -- ఎవతీఱటవ’’ (ఆగండి -- ఆలోచించండి -- ధృవీకరించుకోండి)లి అనే సూత్రాన్ని పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

సైబర్ మోసానికి గురైతే వెంటనే ఫిర్యాదు చేయండి

ఆన్‌లైన్ మోసానికి గురైన వారు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.

- సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్:లి 1930
- లిఆన్‌లైన్ ఫిర్యాదులు: www.cybercrime.gov.in
- సైబర్ ఫ్రాడ్ రిజిస్ట్రీ వాట్సాప్:లి 8712672222

సైబర్ మోసం జరిగిన వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా సత్వర చర్యలకు అవకాశం ఉ ంటుందని ఎస్పీ పేర్కొన్నారు.

జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు

నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డీ4సీ విభాగం ద్వారా జిల్లావ్యాప్తంగా నిరంతరం సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సురక్షితమైన డిజిటల్ వినియోగ పద్ధతులను అలవర్చుకోవాలని, తమ వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.



ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయిన మూడో వన్డే

టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న శుభ్‌మన్ గిల్
భారత్ జట్టులో మార్పుల్లేకుండానే బరిలో దిగాలని నిర్ణయించిన కెప్టెన్
మళ్లీ భారీ వర్షం రావడంతో ఆటకు అంతరాయం
ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్‌కు 2-0 ఆధిక్యం
నవంబర్ 13న బే ఓవల్‌లో జరగనున్న నాలుగో వన్డే



భారత్-న్యూజిలాండ్ మధ్య మూడో వన్డేకు వర్షం అంతరాయం కలిగించింది. హామిల్టన్‌లోని సెడ్డన్ పార్క్‌లో మంగళవారం జరగాల్సిన ఈ మ్యాచ్ ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయింది. దీంతో ఐదు వన్డేల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యం కొనసాగుతోంది. ఉదయం నుంచి వర్షం కురుస్తుండడంతో టాస్ ఆలస్యమైంది. పలుసార్లు టాస్‌ను వాయిదా వేశారు. మధ్యలో కాసేపు వంరుణుడు విరామం ఇవ్వడంతో టాస్ వరకు మార్గం సుగమమైంది. టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. వంసగా మూడోసారి టాస్ గెలిచిన గిల్.. గత రెండు మ్యాచ్‌ల్లో ఆడిన జట్టుతోనే బరిలోకి దిగాలని నిర్ణయించాడు. మ్యాచ్‌ను 40 ఓవర్లకు కుదించి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే మ్యాచ్ ప్రారంభానికి సిద్ధమవుతున్న సమయంలో మళ్లీ వర్షం మొదలైంది. కాసేపటికే అది మరింత పెరగడంతో మైదానాన్ని తిరిగి కవర్లతో కప్పేశారు. ఆటగాళ్లు కూడా డ్రెస్సింగ్ రూములకు చేరుకున్నారు. న్యూజిలాండ్ కాలమానం ప్రకారం రాత్రి 7.50 గంటలకు 20 ఓవర్ల మ్యాచ్ నిర్వహించేందుకు తుది గడువు ఉంది. అప్పటికి ఇంకా 70 నిమిషాల సమయం ఉన్నప్పటికీ వర్షం తగ్గే సూచనలు కనిపించకపోవడంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

మూడో వన్డే రద్దుతో భారత్‌కు సిరీస్‌లో 2-0 ఆధిక్యం కొనసాగుతోంది. మిగిలిన రెండు మ్యాచ్‌ల కోసం ఇరు జట్లు టౌరంగాకు వెళ్లనున్నాయి. నాలుగో వన్డే నవంబర్ 13న బే ఓవల్‌లో, ఐదో వన్డే నవంబర్ 15న జరగనున్నాయి.

తండ్రిని తలపించే బ్యాటింగ్

సెహ్వాగ్ తనయుడి 160 పరుగుల విధ్వంసం
యూఏఈపై 168 బంతుల్లో ఆర్యవీర్ అద్భుత ఇన్నింగ్స్
అండర్-19 ఆసియా కప్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు
తొలుత ఆచితూచి ఆడిన ఆర్యవీర్.. కుదురుకున్నాక దూకుడు
తండ్రితో పాటు కోహ్లీ తనకు స్ఫూర్తి అన్న మాటను నిజం చేస్తున్న ఆర్యవీర్



భారత క్రికెట్‌లో మరో యువ సంచలనం వెలుగులోకి వచ్చాడు. విధ్వంసకర బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లను హడలెత్తించిన మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ వారసుడు ఆర్యవీర్ సెహ్వాగ్.. తండ్రి తరహాలోనే మైదానంలో దూకుడు చూపించాడు. అండర్-19 ఆసియా కప్ 2026లో భాగంగా మంగళవారం యూఏఈతో జరిగిన కీలక మ్యాచ్‌లో ఆర్యవీర్ 160 పరుగులతో చెలరేగాడు. 168 బంతులు ఎదుర్కొని భారీ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ టోర్నీలో ఇప్పటివరకు ఒక ఇన్నింగ్స్‌లో నమోదైన అత్యధిక వ్యక్తిగత స్కోరు ఇదే. మ్యాచ్ ఆరంభంలో ఆర్యవీర్ ఆచితూచి ఆడాడు. తొలి పరుగులు చేసేందుకు 14 బంతులు తీసుకున్నాడు. క్రీజులో కుదురుకున్నాక మాత్రం ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కీలక మ్యాచ్‌లో అతడి శతకం భారత్‌ను పటిష్ఠ స్థితిలో నిలిపింది. చివరకు 168 బంతుల్లో 160 పరుగులు చేసి ఔటయ్యాడు. 153 పరుగుల వద్దే ఈ టోర్నీలో అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డును అధిగమించాడు. తండ్రి వీరేంద్ర సెహ్వాగ్ తొలి బంతి నుంచే బౌలర్లపై దాడి చేసేవాడు. అయితే ఆర్యవీర్ తన ఆటతీరులో తండ్రి దూకుడుతో పాటు విరాట్ కోహ్లీ నుంచి స్ఫూర్తి పొందుతున్నట్లు గతంలో వెల్లడించాడు. దూకుడుగా ఆడటమంటే తనకు ఇష్టమని, సెహ్వాగ్ శైలితో పాటు కోహ్లీ తరహాలోనూ క్రికెట్ ఆడాలనుకుంటున్నానని చెప్పాడు. ప్రత్యర్థి జట్లపై ఆధిపత్యం చెలాయించి భారత్‌కు విజయాలు అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నాడు. దాన్ని ఆచరణలో పెడుతున్నట్లు తాజా ఇన్నింగ్స్‌తో స్పష్టమవుతోంది.

ద్రాగా ముగిసిన భారత్-ఏ సిరీస్

ఫామ్‌లోకి వచ్చిన జైస్వాల్, పడిక్కల్



భారత్ 'ఏ', న్యూజిలాండ్ 'ఏ' జట్ల మధ్య జరిగిన మూడో అనధికారిక టెస్టు ద్రాగా ముగిసింది. వర్షం కారణంగా చివరి రెండు రోజుల ఆట పూర్తిగా సాధ్యం కాలేదు. మంగళవారం నాలుగో రోజు కూడా ఒక్క బంతి పడకుండానే మ్యాచ్‌ను రద్దు చేశారు. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్ 0-0తో ముగిసింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 'ఏ' జట్టు రెండో రోజు 5 వికెట్ల నష్టానికి 464 పరుగుల వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (102) శతకంతో ఆకట్టుకున్నాడు. సాయి సుదర్శన్ (88), తిలక్ వర్మ (81), ధ్రువ్ జురెల్ (71) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. వాషింగ్టన్ సుందర్ (50 నాటౌట్) అర్ధశతకంతో నిలిచాడు. న్యూజిలాండ్ బౌలర్లలో జాక్ గిబ్సన్ రెండు వికెట్లు పడగొట్టాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ 'ఏ' జట్టు మూడో రోజు వర్షం కారణంగా ఆట నిలిచిపోయే సమయానికి 2 వికెట్ల నష్టానికి 36 పరుగులు చేసింది. భారత బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లు తీశాడు. చివరి రోజు కూడా వర్షం ఆటంకం కలిగించడంతో మ్యాచ్‌ను ముందుగానే ముగించారు. ఈ సిరీస్‌లో భారత బ్యాటర్లలో దేవదత్ పడిక్కల్, సాయి సుదర్శన్ ప్రత్యేకంగా నిలిచారు. తొలి మ్యాచ్‌లో పడిక్కల్ 199 పరుగులతో ఆకట్టుకోగా.. సాయి సుదర్శన్ రెండు అర్ధశతకాలు సాధించాడు. ఈ మ్యాచ్‌లో 88 పరుగులు చేశాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో జైస్వాల్ ఐదు ఇన్నింగ్స్‌ల్లో 279 పరుగులు సాధించాడు. 69.75 సగటుతో నిలిచాడు. ఇందులో రెండు శతకాలు ఉన్నాయి. ధ్రువ్ జురెల్ ఈ మ్యాచ్‌లో 71 పరుగులు చేయడంతో పాటు సిరీస్‌లో మరో శతకాన్ని కూడా నమోదు చేశాడు. నవంబర్ 19 నుంచి భారత్, న్యూజిలాండ్ మధ్య ప్రారంభం కానున్న రెండు టెస్టుల సిరీస్‌కు ముందు ఈ మ్యాచ్‌లు భారత ఆటగాళ్లకు సాధనగా ఉపయోగపడ్డాయి. రిషభ్ పంత్ గాయం నుంచి కోలుకుంటుండటంతో తుది జట్టులో జురెల్‌కు అవకాశం దక్కే అంశం ఆసక్తికరంగా మారింది. భారత్ తరఫున జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా, ప్రసిద్ధ్ కృష్ణ కూడా ఈ మ్యాచ్‌లో ఆడారు. అయితే బుమ్రా, ప్రసిద్ధ్ కలిపి కేవలం 11 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేయగలిగారు. జడేజాకు బౌలింగ్ చేసే అవకాశం రాలేదు. బుమ్రా వికెట్ తీయకపోయినా కట్టుదిట్టంగా బౌలింగ్ చేశాడు. ప్రసిద్ధ్ రెండు వికెట్లు పడగొట్టాడు. తొడ కండరాల గాయం నుంచి కోలుకున్న తర్వాత అతడికి ఇదే తొలి మ్యాచ్.

ముంబై ఇండియన్స్‌కు అర్షదీప్ సింగ్.. ట్రేడ్ ఖరారు చేసిన తండ్రి!

ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు అతిపెద్ద సంచలనం నమోదైంది. యువ పేస్ బౌలర్ అర్షదీప్ సింగ్ పంజాబ్ కింగ్స్‌ను వీడి ముంబై ఇండియన్స్ జట్టులోకి మారాడు. ఈ భారీ ట్రేడ్‌కు సంబంధించి పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీలు ఇంకా అధికారిక ప్రకటన విడుదల చేయనప్పటికీ, ఈ విషయాన్ని అర్షదీప్ తండ్రి దర్శన్ సింగ్ స్వయంగా ధ్రువీకరించారు. ప్రస్తుతం న్యూజిలాండ్ పర్యటనలో తన కుమారుడితో పాటు ఉన్న ఆయన, ఈ ట్రేడ్‌కు సంబంధించిన అధికారిక సమాచారం తమకు అందిందని ఒక వీడియో ఇంటర్వ్యూలో వెల్లడించారు. దీంతో ఈ ట్రేడ్ దాదాపు ఖరారైనట్లేనని స్పష్టమైంది.

మాకు కూడా ఆశ్చర్యంగానే ఉంది: దర్శన్ సింగ్

ప్రముఖ క్రీడా జర్నలిస్ట్ విమల్ కుమార్‌తో న్యూజిలాండ్‌లో మాట్లాడిన దర్శన్ సింగ్, ఈ ట్రేడ్ గురించి తమకు ముందుగా ఎలాంటి సమాచారం లేదని తెలిపారు. "ఈ ట్రేడ్ జరిగిందని మాకు కూడా ఆశ్చర్యంగానే తెలిసింది. దీని గురించి మాతో ముందస్తు చర్చలు ఏమీ జరపలేదు. ఇప్పుడు ట్రేడ్ అయినట్లు అధికారిక సమాచారం అందిందని అనుకుంటున్నాను" అని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ ఒప్పందంలో భాగంగా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా పంజాబ్ కింగ్స్‌కు వెళ్తున్నాడా? లేదా? అనే విషయంపై ఆయన ఎలాంటి వ్యాఖ్య చేయలేదు.



పంజాబ్‌ను వీడటం భావోద్వేగంగా ఉంది

పంజాబ్ కింగ్స్‌తో అర్షదీప్‌కు ఉన్న అనుబంధాన్ని దర్శన్ సింగ్ గుర్తుచేసుకున్నారు. "ఒక వ్యక్తి ఎక్కడ పుట్టినా, ఆ ప్రదేశంతో జీవితాంతం ఒక ప్రత్యేకమైన అనుబంధం ఉంటుంది. అర్షదీప్‌కు పంజాబ్ కింగ్స్ అలాంటిదే. ఆ జట్టుతో అతనికి బలమైన బంధం ఉంది. అందుకే ఆ జట్టును వీడాల్సి రావడం కొంచెం భావోద్వేగంగా అనిపిస్తోంది" అని ఆయన అన్నారు. అయితే, ప్రతీ ఫ్రాంచైజీ తమ జట్టు సమతూకం కోసం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటుందని, వారు కూడా అందుకు అనుగుణంగానే అర్షదీప్‌ను ట్రేడ్ చేసి ఉంటారని అభిప్రాయపడ్డారు.

ముంబై జట్టులోకి వెళ్లడం సంతోషమే

పంజాబ్‌ను వీడటం బాధగా ఉన్నప్పటికీ, ముంబై ఇండియన్స్ జట్టులోకి వెళ్లడంపై దర్శన్ సింగ్ సంతోషం వ్యక్తం చేశారు. "ముంబై ఇండియన్స్‌లో చేరడం మాకు చాలా ఆనందంగా ఉంది. అక్కడ అతని పాత కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ వంటి పాత సహచరులు ఉన్నారు. కాబట్టి మేం సంతోషంగా ఉన్నాం" అని వివరించారు. ఐపీఎల్ 2027లో బుమ్రా, అర్షదీప్ కలిసి బౌలింగ్ చేయడాన్ని చూడటానికి తాను కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. "ఇక ముంబై బౌలింగ్ అటాక్ అద్భుతంగా ఉంటుంది. ఏ స్కోరునైనా వారు అడ్డుకోగలరు. ప్రత్యర్థి జట్లను 200 పరుగుల లోపే కట్టడి చేస్తారని అభిమానులు అంటున్నారు. ఇది గొప్ప భాగస్వామ్యం అవుతుంది" అని ఆయన అన్నారు. అయితే, ఐపీఎల్‌లో పిచ్‌లు బ్యాటింగ్‌కు అనుకూలంగా (ఫ్లాట్‌గా) ఉంటాయని, అక్కడ ఏమైనా జరగొచ్చని వాస్తవిక దృక్పథంతో వ్యాఖ్యానించారు. ఈ ట్రేడ్ జీతం, ఇతర వివరాలు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది.

ఇదే నా బౌలింగ్ విజయ రహస్యం: అన్షుల్ కాంబోజ్

పిచ్ స్వభావం, మ్యాచ్ పరిస్థితులకు అనుగుణంగా కచ్చితమైన లైన్, లెంగ్త్‌తో బౌలింగ్ చేయడమే తన విజయ రహస్యమని భారత యువ పేసర్ అన్షుల్ కాంబోజ్ తెలిపాడు. బౌలింగ్‌లో క్రమశిక్షణ పాటించడం, పరిస్థితులను త్వరగా అంచనా వేసి సరైన ప్రదేశాల్లో బంతులు వేయడంపై దృష్టి పెడుతున్నానని చెప్పాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో తన ప్రదర్శనకు ఇదే కారణమని వివరించాడు. క్రికెట్‌లో తన ఎదుగుదల గురించి మాట్లాడుతూ.. 13 ఏళ్ల వయసులో ఆట ప్రారంభించినట్లు కాంబోజ్ తెలిపాడు. హర్యానా తరఫున ఆడిన అనుభవం తనకు ఉపయోగపడుతోందన్నాడు. అక్కడి వాతావరణం, పిచ్‌లకు న్యూజిలాండ్‌లోని పరిస్థితుల్లో కొంత పోలిక ఉండటంతో ఇక్కడి పరిస్థితులకు అలవాటు పడటం సులువైందని పేర్కొన్నాడు. సిరీస్‌లో భాగంగా హామిల్టన్‌లోని సెడ్డన్ పార్క్‌లో జరగాల్సిన మూడో వన్డేకు ముందు అతడు ఈ విషయాలు వెల్లడించాడు. భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడంతో తన కల నిజమైందని కాంబోజ్ చెప్పాడు. దేశం తరఫున ఆడాలని ప్రతి క్రికెటర్ కలలు కంటాడని, జాతీయ జట్టులో చోటు దక్కడం తనకు ఎంతో సంతోషాన్నిస్తోందని తెలిపాడు.

చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడిన అనుభవం కూడా



తనకు ఎంతో నేర్పిందని చెప్పాడు. మహేంద్ర సింగ్ ధోనీ, ప్రధాన కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మార్గదర్శకత్వంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నానని వెల్లడించాడు. ఫలితాల గురించి ఎక్కువగా ఆలోచించకుండా మైదానంలో తన బాధ్యతలపై దృష్టి పెడుతున్నట్లు తెలిపాడు. ఆటను మెరుగుపరుచుకునేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నానని వివరించాడు. న్యూజిలాండ్ పరిస్థితులకు అలవాటు పడటంలో వాతావరణం, పిచ్‌లను అర్థం చేసుకోవడం కీలకమని కాంబోజ్ తెలిపాడు. భారత్-ఏ సిరీస్ సమయంలో ఇక్కడి వాతావరణానికి అలవాటు పడటంతో పాటు ఏ ప్రాంతాల్లో బంతులు వేయాలనే విషయంపై దృష్టి పెట్టినట్లు చెప్పాడు. ఇక్కడి పిచ్‌లు కొంత చల్లగా, వేగంగా స్పందించే స్వభావంతో ఉన్నాయని పేర్కొన్నాడు. బౌలింగ్‌ను అనవసరంగా సంక్లిష్టం చేసుకోకుండా సరళమైన ప్రణాళికతో ముందుకెళ్తున్నానని కాంబోజ్ తెలిపాడు. పిచ్, మ్యాచ్ పరిస్థితులను బట్టి సరైన లైన్, లెంగ్త్‌తో బంతులు వేయడమే తన ప్రాధాన్యమని స్పష్టం చేశాడు. ప్రస్తుతం ఈ విధానం తనకు మంచి ఫలితాలనిస్తోందని చెప్పాడు.



శ్రీదేవి కూతురుపై ఎన్నో ఆశలు.. చివరికి ఎందుకిలా జరిగింది?

శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ సినిమాల్లోకి వస్తోందంటే తెలుగు ప్రేక్షకుల్లో ఒకప్పుడు ఎంతో ఆసక్తి కనిపించింది. ముఖ్యంగా టాలీవుడ్‌లో.. ఆమె ఎంట్రీ కోసం చాలామంది ఎదురుచూశారు. దీనికి ప్రధాన కారణం శ్రీదేవికి తెలుగు సినిమాలతో ఉన్న బీభత్సమైన క్రేజ్. ఒకప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలిగిన శ్రీదేవి, ప్రేక్షకుల మనసుల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారు. ఒకరకంగా అన్ని భాషల కన్నా కూడా శ్రీదేవి సొంత భాష తెలుగులో ఆమె ఎన్నో విజయాలు అందుకుంది. అలాంటి నటి కూతురు తెలుగు సినిమాల్లోకి వస్తే ఆమె కూడా ఇక్కడ మంచి గుర్తింపు తెచ్చుకుంటుందని చాలామంది భావించారు. కానీ ఇప్పటివరకు పరిస్థితులు మాత్రం అనుకున్నట్లుగా లేవు. జాన్వీ కపూర్ ఎన్టీఆర్ హీరోగా నటించిన దేవర సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ఈ సినిమాపై ఆమెకు మాత్రమే కాకుండా తెలుగు ప్రేక్షకుల్లోనూ మంచి అంచనాలు ఉన్నాయి. అయితే సినిమాలో ఆమె పాత్రకు పెద్దగా ప్రాధాన్యం లేకపోవడంతో ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. అయినప్పటికీ మొదటి సినిమాతోనే ఆమె ప్రయాణాన్ని అంచనా వేయడం సరైంది కాదని.. చాలామంది భావించారు. తర్వాతి సినిమాలతో తన నటనతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ఆశించారు. కానీ ఆ తర్వాత కూడా జాన్వీకి అనుకున్న స్థాయిలో విజయం, ప్రశంసలు దక్కలేదు. రామ్ చరణ్‌తో వచ్చిన పెద్ది సినిమా.. ఆమెకు ప్రశంసలు కన్నా ఎక్కువ విమర్శలు తెచ్చి పెట్టింది. అసలు శ్రీదేవి కూతురు ఇలాంటి సినిమాలు ఎందుకు ఒప్పుకుంటుంది అని ఎంతోమంది అసహనం వ్యక్తం చేశారు. అయినా కూడా సరేలే రామ్ చరణ్ సినిమా కాబట్టి ఒప్పుకోనుంటుంది.. తర్వాత అయినా ఈ అమ్మడు ఫ్లాప్ చేసుకుంటుందేమో అని ఎవరో ఛాన్స్ ఇవ్వడానికి కూడా సిద్ధ పడ్డారు తెలుగు ప్రేక్షకులు.



పవన్ కళ్యాణ్ - అన్నా కొణిదెల మధ్య రెండు నెలల్లోనే ఏమైపోయింది?

సినీ సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాల్లో జరిగే పరిణామాలు ఎప్పుడూ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతుంటాయి. ముఖ్యంగా ఎంతోకాలం కలిసి జీవించిన జంట విడిపోతున్నట్లు ప్రకటిస్తే అందరిలోనూ ఎన్నో ప్రశ్నలు మొదలవుతాయి. ఇప్పుడు పవన్ కళ్యాణ్, అన్నా కొణిదెల విడిపోవాలనే నిర్ణయం కూడా ఫాన్స్ దగ్గర నుంచి ఎన్నో అనుమానాలు తెచ్చిపెడుతున్నాయి. 13 ఏళ్ల వైవాహిక జీవితానికి ముగింపు పలుకుతున్నట్లు వార్తలు రావడంతో అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. అయితే అందరినీ ఎక్కువగా ఆలోచింపజేస్తున్న విషయం మాత్రం ఒక్కటే. కేవలం రెండు నెలల్లోనే అసలు ఏమైపోయింది అని.

పవన్ కళ్యాణ్, అన్నా కొణిదెల 2013 సెప్టెంబర్‌లో వివాహం చేసుకున్నారు. రష్యాకు చెందిన అన్నా లెజ్నెవాతో పవన్ హైదరాబాద్‌లో ప్రత్యేక వివాహ చట్టం ప్రకారం ఒక్కటయ్యారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇన్నేళ్ల పాటు కలిసి జీవించిన ఈ జంట ఇప్పుడు విడిపోవాలని నిర్ణయించుకోవడం అభిమానులను షాక్ కి గురి చేసింది. అయితే ఈ వార్తల్లో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న మరో విషయం ఏమిటి అంటే.. గత రెండు నెలల్లో జరిగిన పరిణామాలు. సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అన్నా కొణిదెల సోషల్ మీడియాలో చాలా చాలా ప్రేమగా.. శుభాకాంక్షలు తెలిపారు. భర్తతో కలిసి దిగిన ఫొటోను పంచుకుంటూ ఆయనపై ప్రశంసలు కురిపించారు. ఎంతోమంది హృదయాల్లో పవన్‌కు ప్రత్యేక స్థానం ఉందని ఆమె తన పోస్టులో పేర్కొన్నారు. అంతేకాదు మెగా ఫ్యామిలీ గురించి కూడా ఎన్నో మంచి పోస్టులు పెడుతూ వచ్చింది. కానీ ఇప్పుడు విడిపోతున్నట్లు వార్తలు రావడంతో ఆ పాత పోస్టును అభిమానులు గుర్తు చేసుకుంటున్నారు. రెండు నెలల క్రితం ఎంతో ప్రేమగా పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పిన అన్నా ఇప్పుడు విడిపోవాలని ఎందుకు నిర్ణయించుకున్నారు.. ఈ తక్కువ సమయంలో ఏమైనా మార్పులు చోటుచేసుకున్నాయా.. అనేది అందరిలో అందరిలో మొదలైన ప్రశ్న. ఇదే సమయంలో సాయి ధరమ్ తేజ్ నిశ్చితార్థ వేడుకకు పవన్ కళ్యాణ్ హాజరుకాకపోవడం, అన్నా కొణిదెల కూడా ఆ వేడుకలో కనిపించకపోవడంతో కొందరు అభిమానుల్లో అనుమానాలు మొదలయ్యాయి. ఈ ఎంగేజ్మెంట్ కి ముందే వీళ్ళిద్దరూ విడిపోవాలని ఫిక్స్ అయి ఉంటారని.. కానీ దానికి గల కారణాలు మాత్రం ఏమిటి అని అభిమానులు తెగ ఆలోచిస్తున్నారు. మొత్తానికి వీళ్లిద్దరిలో ఎవరో ఒకరు.. విడాకులకు గల కారణం చెప్పేవరకు.. ఎవరికి క్లారిటీ రాదేమో.

దీపావళి లుక్‌తో కట్టి పడేసిన నటి కం గాయని

దీపావళి పండుగ సందర్భంగా సెలబ్రిటీల సోషల్ మీడియా సందడి మామూలుగా లేదు. పార్టీ వైబ్ ని సృష్టిస్తూ, నిరంతర ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తుంటే అవి అంతర్జాలంలో జోరుగా వైరల్ అవుతున్నాయి. ప్రముఖ నటి, గాయని సోఫీ చౌదరి దీపావళి లుక్ ఇప్పుడు ట్రెండింగ్ గా మారింది. అందమైన నలుపు రంగు రాయల్ చీరలో మెరిసి అభిమానులను ఆకట్టుకున్నారు. --దీపావళికి సిద్ధమై చిన్నపాటి అలజడి సృష్టించాను-- అంటూ సోషల్ మీడియాలో షేర్ చేసిన తాజా ఫోటోలు ప్రస్తుతం నెట్టింట విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ట్రెడిషనల్ చీరకట్టుకు గ్లామరస్ టచ్ ఇస్తూ సోఫీ చైదరి చేసిన ఈ ఫొటోషూట్ అభిమానులను గొప్పగా ఆకట్టుకుంటోంది. ఈ ప్రత్యేక లుక్ కోసం సోఫీ చౌదరి ప్రముఖ డిజైనర్ లేబుల్ రూపొందించిన నలుపు రంగు చీరను ఎంచుకోగా, ఫ్యాషన్ స్టైలిస్ట్ మోహిత్ రాయ్ దీనికి రూపకల్పన చేశారు. ఫరా ఖాన్ వరల్డ్ బ్రాండ్‌కు చెందిన గ్రాండ్ జ్యువెలరీ, భారీ ఇయర్ రింగ్స్ ఈ అవుట్‌ఫిట్‌కు మరింత రాయల్ లుక్‌ను తీసుకొచ్చాయి. అంబరీన్ యూసుఫ్ మేకప్, హ్యారీ రాజ్‌పుత్ హెయిర్ స్టైలింగ్ ఈ గ్లామరస్ లుక్‌ను మరింత పర్ఫెక్ట్‌గా తీర్చిదిద్దాయి. సోఫీ చౌదరి షేర్ చేసిన ఈ ఫొటోలపై బాలీవుడ్ ప్రముఖులు, అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. నటి నర్గీస్ ఫక్రీతో పాటు పలువురు సినీ ప్రముఖులు సోఫీ స్టైలిష్ అప్పియరెన్స్‌ను మెచ్చుకుంటూ కామెంట్లు చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ లేటెస్ట్ లుక్.. ఈ దీపావళి సీజన్‌లో అత్యంత ఆకర్షణీయమైన పండుగ లుక్స్‌లో ఒకటిగా నిలిచింది. సోఫీ ఇంతకుముందు మహేష్ 1- నేనొక్కడినే చిత్రంలో ఐటమ్ పాటలో మెరిసిన సంగతి తెలిసిందే. హిందీ చిత్రసీమలో రెగ్యులర్ గా సినిమాలు చేయకపోయినా.. సెలబ్రిటీ షోలతో మెరుస్తోంది.



బిజినెస్ ఉమెన్ గా తొలి దీపావళి.. తమన్నా అవుట్ ఫిట్ ఖరీదు ఎంత అంటే

శ్రీ అనే సినిమా ద్వారా తెలుగు తెరకు పరిచయమై హ్యాపీడేస్ సినిమాతో ఆడియన్స్ హృదయాలు దోచుకుంది మిల్కీ బ్యూటీ తమన్న. అందం , అభినయంతో అద్భుతమైన నటనతో ఆకట్టుకుంటూ ప్రేక్షకులను అలరించిన ఈ ముద్దుగుమ్మ.. ఇండస్ట్రీకి వచ్చే 17 సంవత్సరాలకు పైగానే అవుతున్నా.. ఇంకా హీరోయిన్గా అవకాశాలు అందుకుంటూ తన అద్భుతమైన నటనా ప్రతిభతో మంచి ప్రేక్షక ఆదరణ సొంతం చేసుకుంది. అలాంటి ఈమె ఇటీవల బిజినెస్ రంగంలోకి కూడా అడుగుపెట్టిన విషయం తెలిసిందే. వజ్రాభరణాల రిటైలర్ లో సుదీర్ఘ అనుభవం కలిగిన తన తండ్రి సంతోష్ భాటియాతో కలిసి ఈమె తమన్నా ఫైన్ జ్యువెలరీ బ్రాండ్ ను స్థాపించింది. తన సొంత నిధులతో నిర్మించిన ఈ బ్రాండ్ ప్రధాన స్టోర్ ముంబై లోని జుహులో ప్రారంభించడం జరిగింది. ఇక అధికారిక తమన్నా ఫైన్ జ్యువెలరీ వెబ్సైట్లో వీటి కలెక్షన్లు కూడా మనకు అందుబాటులో ఉంచింది తమన్నా. అంతేకాదు తన బ్రాండ్ ఆభరణాలకు తానే మోడల్గా వ్యవహరిస్తూ తన వ్యాపార సామ్రాజ్యాన్ని మరింత విస్తరించుకునే ప్రయత్నం చేస్తోంది. ఇదిలా ఉండగా బిజినెస్ ఉమెన్ గా మారిన తమన్నా తొలిసారి తన జ్యువెలరీ స్టోర్ లో తొలి దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకుంది. కుటుంబ సభ్యులు , సన్నిహితుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఇకపోతే ఈ దీపావళి వేడుకల్లో తమన్న ధరించిన బౌట్ ఫిట్ అందరి దృష్టిని ఆకట్టుకుంది. రెడ్ కలర్ అనార్కలి కుర్తా ధరించిన ఈమె ఇందులో తాను ధరించిన దుస్తులను మొదలుకొని పెట్టుకున్న జువెలరీ వరకు ప్రతి వస్తువుతో అందరి దృష్టిని ఆకర్షించింది. మరి బౌట్ఫిట్ తోనే కాదు అవుట్ ఫిట్ ఖరీదుతో కూడా అందరిని విస్మయానికి గురిచేసింది తమన్నా.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA